# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 250 | శనివారం 06 -09 -2025 | పేజీలు : 12 | వెల-3





# నేను నిత్య విద్యార్థిని

- రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటా
- ఉపాధ్యాయ దినోత్సవంలో చంద్రబాబు
- సరదాగా నవ్వుతూ..నవ్విస్తూ టీచర్లతో మమేకం
- మంత్రి లోకేశ్‌కు ఐటీ బాగా తెలుసు
- కానీ నాతో పోటీ పడి పని చేయలేడు
- మనవడు దేవాన్ష్ స్పీడ్ నేనందుకోలేను
- నా గురువు ఇప్పటికీ నాకు గుర్తే
- నేనూ టీచర్ కావాల్సినవాడినే
- దేశంలో రాష్ట్రం నం.1 కావాలి
- అందుకే నిరంతరం పనిచేస్తా
- బోధనలో టెక్నాలజీ, వైవిధ్యం పెరగాలి
- పిల్లలకు ఆస్తుల కంటే చదువే ముఖ్యం

2లో

తాను నిత్య విద్యార్థిని అని, ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఉంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కొత్తగా నేర్చుకున్న విషయాల ద్వారా ప్రజలకు ఎలాంటి మేలు జరుగుతుందా అని నిత్యం ఆలోచిస్తానన్నారు. అలాగే బోధనలోనూ అనేక మార్పులు రావాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనావిధానం మారాలని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విజయవాడలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. 175 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రదానంచేశారు. అనంతరం వారిని ఉద్దేశించి సీఎం మాట్లాడారు. "గురువులకే గురువు సర్వేపల్లి రాధాక ృష?న్. నేను తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పటినుంచీ విధిగా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి హాజరవుతున్నాను. ఉత్తమ టీచర్లు ఈ సభలో పలు సూచనలు చేశారు. వాటిని ఒక పుస్తకంగా తీసుకొస్తాం." అని చంద్రబాబు తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

# ఏపీ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం



- లోకేశ్‌కు ప్రధాని హామీ
- 'యోగాంధ్ర' కాఫీ టేబుల్ బుక్‌ను మోదీకి అందించిన మంత్రి
- రాష్ట్రంలో పెట్టుబడులకు సహకరించండి
- ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు మద్దతివ్వండి
- ఉన్నత విద్యలో మెరుగైన ఫలితాలకు మార్గనిర్దేశం చేయండి.. మోదీకి వినతి
- జీఎస్టీ సంస్కరణలకు సంపూర్ణ మద్దతు

2లో

ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధికి కేంద్రప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ శుక్రవారం ఢిల్లీలో ప్రధానితో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర రేగా.. యోగా దినోత్సవం సందర రేగా జూన్‌లో రాష్ట్రంలో నిర్వహించిన యోగాంధ్ర వేడుకలపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఆయనకు అందజేశారు. సుమారు 45 నిమిషాలు సమావేశం జరిగింది. రాష్ట్రానికి చెందిన కొన్ని ముఖ్య విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో ఇటీవలి పరిణామాలను లోకేశ్ ప్రధానికి వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన గత 15 నెలల్లో కేంద్రం మద్దతు, సహకారంతో అనేక సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. 'మీ నేత ృత్వంలో వికసిత్ భారత్-2047లో భాగస్వాములం అవుతాం' అని చెప్పారు. ప్రగతి దిశగా అడుగులు వేస్తున్న ఏపీలో పెట్టుబడుల ఆకర్షణకు, అభివ ృద్ధి కార్యక్రమాలకు మరింత తోడ్పాటు అందించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు 'అడ్వాన్స్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్' సెమీకండక్టర్ యూనిట్‌ను మంజూరు చేసినందుకు క ృతజ్ఞతలు తెలియజేశారు.

## యూరియా వచ్చేసింది..!

- కర్నూలు రైల్వే స్టేషన్ గూడ్ షెడ్ నుంచి యూరియా సరఫరా
- రైతులకు తీరనున్న కష్టాలు
- జిల్లాకు 6,102 మెట్రిక్ టన్నులు కేటాయింపు
- కర్నూలు, ఆదోనికి చేరుకున్న 2,203 మెట్రిక్ టన్నులు
- యూరియా సరఫరాపై విజిలెన్స్ నిఘా

2లో




## భూ భారతి అమలు కావాలంటే.. జీపీవోల పాత్ర కీలకం

రెవెన్యూ శాఖలో మెరుగైన సేవల కోసం గ్రామ పాలన అధికారుల(జీపీవో)ను నియమించినట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో రెవెన్యూ సిబ్బందిది కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో 'కొలువుల పండుగ' కార్యక్రమంలో



2లో


## హాప్ హాప్.. టిప్ టాప్




2లో

## గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా విశాఖ

### త్వరలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు
### సీఎం నారా చంద్రబాబునాయుడు



2లో

## ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా?

- యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా? అన్న కవిత
- లక్ష్మణ్ యాదవ్ అనే రైతును పోలీసులు వేధించారని మండిపాటు
- పోలీసులు చట్టవ్యతిరేక చర్యలకు దిగుతున్నారని విమర్శ



2లో




# తీరు మారడం లేదు!

- ఏసీబీకి పట్టుబడుతున్నా మారని ఉద్యోగులు
- ఉమ్మడి జిల్లాలో చిక్కుతున్న అవినీతి తిమింగలాలు
- సగటున నెలకో కేసు నమోదు
- కీలకశాఖల్లో రాజ్యమేలుతున్న అవినీతి

2లో

కేసుల విచారణలో జాప్యమూ కారణమే ప్రభుత్వశాఖల్లో అధికారులు, ఉద్యోగుల అవినీతి ఆగడం లేదు. తరచూ ఏసీబీకి పట్టుబడుతున్నా లంచాలు పుచ్చుకునేందుకు ఏ మాత్రం వెనకంజ వేయడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి లంచాలు తీసుకోకుండా పారదర్శకంగా సిటిజన్ చార్టర్ ప్రకా రం

# యూరియా వచ్చేసింది..!

రైతులను వేధిస్తున్న యూరియా వ్యథలు తీరబోతున్నాయి. అన్నదాతలకు అవసరమైన యూరియాను అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. కర్నూలు జిల్లాకు తక్షణం 6,102 మెట్రిక్ టన్నులు అవసరం ఉందని వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చారు. సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం స్పందించింది. యూరియా సరఫరాకు చర్యలు చేపట్టింది. శుక్రవారం కర్నూలు, ఆదోని రైల్వే స్టేషన్ గూడ్ షెడ్లకు ఆయా కంపెనీల యూరియా 2,203 మెట్రిక్ టన్నులు చేరింది. అక్కడి నుంచి ఏపీ మార్క్‌ఫెడ్ గోదాములకు, ప్రైవేటు వ్యాపారులకు సరఫరా చేశారు. మిగిలిన కోటా కూడా రెండు మూడు రోజుల్లో వస్తుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. అయితే.. యూరియా పక్కదారి పట్టకుండా విజిలెన్స్ అధికారులు నిఘా పెట్టారు. ప్రతి బస్తా రైతు ఇంటికే చేరేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర?ం 4,22,540 హెక్టార్లు. ఈ ఏడాది 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 3,38,488 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేశారు. అందులో ధాన్యపు పంటలు 14,900 హెక్టార్లు, పప్పు దినుసులు 39,147 హెకార్లు, నూనె గింజలు (ఆయిల్ సీడ్స్) పంటలు 37,157 హెకార్లు, పత్తి 2,17,430 హెక్టార్లు, మిరప 5,538 హెక్టార్లు, ఉల్లి 10,797 హెక్టార్లు, వరి 6,668 హెక్టార్లలో సాగు చేశారు. ఖరీఫ్ మొత్తానికి ఏప్రిల్ నుంచి సెప్టెంబరు ఆఖరు వరకు యూరియా 51,275 మెట్రిక్ టన్నులు, డీఏపీ 19,035 టన్నులు, పోటాష్ 1,485 టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 1,04,840 టన్నులు, ఎస్ఎస్‌పీ 1,587 మెట్రిక్ టన్నులు అవసరం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఏ నెలలో ఏ ఎరువు ఎంత అవసరం ఉందో ప్రణాళికను ప్రభుత్వానికి పంపించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 10-15 శాతం యూరియా సరఫరా తగ్గించింది. ఆ స్థానంలో నానో యూరియాను ప్రోత్సహించింది. అయితే గుళికల యూరియాకు అలవాటి పడిన రైతులు నానో యూరియాపై మొగ్గు చూపకపోవడం, యూరియా సరఫరాలో లోపాలు ఉండటంతో అన్నదాతకు కష్టాలు మొదలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి అసరమైన మేరకు యూరియా సరఫరాకు చర్యలు తీసుకుంది.

**జిల్లాకు చేరిన యూరియా** ఖరీఫ్ సీజన్ మొత్తానికి 51,275 మెట్రిక్ టన్నులు యూరియా అవసరం ఉందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. ఇప్పటి వరకు 24,991 టన్నుల యూరియా ఏపీ మార్క్‌ఫెడ్, ప్రైవేటు వ్యాపారుల ద్వారా అందజేశారు. 1,244 టన్నులు ప్రస్తుతం నిల్వ ఉంది. సెప్టెంబరు నెలలో 6,102 మెట్రిక్ టన్నుల యూరియా కావాలంటూ జిల్లా అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపించారు. స్పిక్ కంపెనీ యూరియా 904 మెట్రిక్ టన్నులు, ఐపీఎల్ కంపెనీ 2,600 మెట్రిక్ టన్నులు, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (సీఐఎల్) 2,598 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు కేటాయించారు. శుక్రవారం కర్నూలు రైల్వే స్టేషన్ గూడ్స్‌షెడ్‌కు స్పిక్ యూరియా 904 టన్నులు వచ్చింది. అందులో 70 శాతం ఏపీ మార్క్‌ఫెడ్‌కు, 30 శాతం డీలర్లకు సరఫరా చేశారు. ఆదోని రైల్వే గూడ్‌షెడ్‌కు సీఐఎల్ కంపెనీ యూరి 1,299 టన్నులు వచ్చింది. అందులో 55 శాతం ఏపీ మార్క్‌ఫెడ్‌కు, 20 శాతం మన గ్రోమోర్ కేంద్రాలకు, 25 శాతం ప్రైవేటు డీలర్లకు సరఫరా చేశారు. మిగిలిన యూరియా త్వరలోనే వస్తుందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా యూరియాలో 70 శాతం వరకు ఏపీ మార్క్‌ఫెడ్‌కు ఇస్తుంది. అక్కడి నుంచి గ్రామాల్లోని ప్రాథమిక వ్యవసాయ పరస్పర సహకార సంఘాలు (పీఏసీఎస్)కు సరఫరా చేస్తుంది. సొసైటీలకు ఇస్తున్న యూరియా మెజార్టీగా రాజకీయ పలుకుబడి కలిగిన బడా రైతుల ఇళ్లకే చేరుతుండడంతో సామాన్య రైతులకు అందని ద్రాక్షగా మారింది. దీనికి తోడు గ్రామ రాజకీయాలు కూడా యూరియా సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి. సొసైటీల్లో యూరియా లభించని రైతులు ప్రైవేటు డీలర్లను ఆశ్రయిస్తున్నారు. డీలర్లకు 30-40 శాతానికి మించి యూరియా ఇవ్వడం లేదు. దీనికి తోడు యూరియా కావాలంటే బయో ఎరువులు కొనాలని లింక్ పెడుతుండటం, కొందరు వ్యాపారులు ధనాపేక్షతో యూరియా కృత్రిమ కొరత సృష్టించడంతో రైతులు ఇబ్బందులు తప్పడం లేదు. దీనిని పసిగట్టిన కూటమి ప్రభుత్వం విజిలెన్స్ నిఘా పెట్టడంతో యూరియా వ్యథలు రైతులకు తప్పాయని అంటున్నారు. ముఖ్యంగా ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా పీఏసీఎస్ సొసైటీలకు సరఫరా చేస్తున్న యూరియా రైతుకు ఎంత సరఫరా చేశారో పక్కాగా నిఘా పెడితే యూరియా కొరతతో రైతులు ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఉండదు.

**2,299 మెట్రిక్ టన్నులు యూరియా వచ్చింది** జిల్లాకు 6,102 మెట్రి క్ టన్నులు యూరియా అవసరం ఉందని ప్రభుత్వానికి నివేదిక పంపించాం. ప్రస్తుతం 2,203 మెట్రిక్ టన్నులు కర్నూలు, ఆదోనికి చేరింది. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఏపీ మార్క్‌ఫెడ్, ప్రైవేటు డీలర్లకు రేషియో ప్రకారం పంపిణీ చేశాం. యూరియా ఒక్క బస్తా కూడా పక్కదారి పట్టకుండా చర్యలు చేపడుతున్నాం. రైతులకు ఏ మాత్రం ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తున్నాం. ఎక్కడైనా యూరియా అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం ఇస్తే తక్షణ చర్యలు తీసుకోవడమే కాకుండా కేసులు నమోదు చేస్తాం.

# నేను నిత్య విద్యార్థిని

**నేతల పిల్లలు చదవరు..కానీ,** "సాధారణంగా రాజకీయ నాయకుల పిల్లలు సరిగా చదువుకోరు. లోకేశ్ తన తాత సీఎం అయ్యాక పుట్టాడు. ఆ తర్వాత నేను సీఎం అయ్యాను. కుటుంబంలో ఇలాంటి పరిస్థితి ఉంటే చాలా మంది చదవరు. ఇతర అలవాట్లు పెంచుకుంటారు. కానీ లోకేశ్ ఉన్నత విద్యను అభ్యసించారు. ఆ ఘనత వాళ్ల అమ్మదే." నేను అడిగినా సీటు ఇవ్వలేదు: "ఒకప్పుడు నేను ఐటీ అంటే ఎగతాళి చేశారు. నేను మొదట్లో సీఎంగా ఉన్నప్పుడు ఐఐటీల్లో మన విద్యార్థులు చాలా తక్కువగా ఉండేవారు. వారి సంఖ్య పెంచాలని విద్యావేత్త చుక్కా రామయ్యను పిలిపించి మాట్లాడాను. ఆయన 10వేల మందికి పరీక్ష పెట్టి 100 మందిని ఎంపిక చేస్తారు. అందరూ ఐఐటీల్లో సీట్లు సాధిస్తారు. ఆయన ఇన్‌స్టిట్యూట్‌లో సీట్లు కావాలని కొందరు నన్ను అడిగేవారు. ఆయనకు ఫోన్ చేసి అడిగితే ఏమైనా అడగండి కానీ సీటు మాత్రం అడగొద్దని ఖరాఖండీగా చెప్పారు. అలా అంటే సీఎంలుగా ఉండేవాళ్లకు కోపం వస్తుంది. కానీ నాకు ఆయనపై గౌరవం పెరిగింది".

**ప్రతి స్కూల్‌లో సోషల్ మీడియా** "ప్రతి పాఠశాలలో సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఏర్పాటుచేసుకోవాలి. పూర్వవిద్యార్థులను అందులో మమేకం చేయాలి. బదిలీల్లో కౌన్సెలింగ్ ప్రవేశపెట్టి టీచర్ల గౌరవం పెంచాం. నా పాలనలో టీచర్లు, ఉద్యోగులకు ఇబ్బందులు ఉండవు. పరిశ్రమలకు ఏది అవసరమో సిలబస్ అలా మారాలి.."

**సభలో నవ్వులు** ఉపాధ్యాయ దినోత్సవంలో చంద్రబాబు నవ్వులు పూయించారు. మంత్రి లోకేశ్‌కు ఎంత ఎక్కువగా టెక్నాలజీ తెలిసినా తనతో పోటీ పడలేరని సరదాగా వ్యాఖ్యానించారు. మనవడు దేవాన్ష్ మాట్లాడేది తనకు అర్థంకావట్లేదని, అంత స్పీడ్‌గా ఉన్నాడన్నారు. "మన కంటే ఇతర రాష్ట్రాలు ముందుంటే నేను సహించలేను. నాకు అసూయ. అందుకే రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలపడానికి నిరంతరం పనిచేస్తుంటాను." అని సీఎం వ్యాఖ్యానించడంతో అందరూ గట్టిగా నవ్వారు.

# ఏపీ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం

'కేంద్ర నిర్ణయం రాష్ట్ర పారిశ్రామికవృద్ధికి కీలక మలుపు. అలాగే ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు కేంద్రం నిరంతర సహకారం అందించాలి. తద్వారా రాష్ట్రంలో భారీ స్థాయిలో ఉపాధి లభించి, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది' అని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. విద్యా మంత్రిగా చేపడుతున్న విద్యా సంస్కరణల గురించి కూడా వివరించారు. విద్యా ప్రమాణాలను పెంచడానికి, అభ్యాసన ఫలితాల నాణ్యతను మెరుగుపరచడానికి రాష్ట్రప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యలో ఆంధ్రప్రదేశ్ మెరుగైన ఫలితాలను సాధించడానికి సాయం చేయడంతో పాటు మద్దతు, మార్గదర్శకత్వం అందించాలని అభ్యర్థించారు. అనంతరం కేంద్రం తాజాగా చేపట్టిన జీఎసటీ సంస్కరణలకు మద్దతు ప్రకటించి ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సంస్కరణలతో దేశంలోని కోట్లాది మంది నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందన్నారు. ఇవి రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలు, చిన్న వ్యాపారాల వృద్ధికి మరింత తోడ్పడతాయని.. మధ్యతరగతి ప్రజల్లో మరింత పొదుపును ప్రోత్సహిస్తాయని ప్రధానికి లోకేశ్ తెలిపారు.

# తీరు మారడం లేదు!

పనులు నిర్వహించాల్సిన అధికారులు వాటి ని గాలికివదిలేసి యథేఛగా అవినీతికి పాల్పడుతూ పనులు చక్కబెడుతున్న తీరు తరచూ వెలుగులోకి వస్తోంది. ఎలాంటి బెదురు లేకుండా ఏకంగా పనిచేసే కార్యాలయాల్లోనే లంచాలు తీసుకుంటూ పట్టుబడుతున్నారు. ఆమ్యామ్యాలు ఇవ్వపోతే నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగినా పనులు కావడం లేదని, అదే దొడ్డిదారిలో అయితే చిటికెలో పనిచేసి పెడుతున్నారనే ఆరోపణలు అన్నిశాఖల అధికారులపై ఉన్నాయి. ప్రతీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే 'ప్రజావాణి'కి వచ్చే ఫిర్యాదుల్లో లంచాలు ఇవ్వలేనిస్థితిలో ఉన్న బాధితులే ఉంటున్నారని తెలుస్తోంది. గురువారం నల్లగొండ జిల్లా మత్స్యశాఖ అధికారి చరితారెడ్డి తన కార్యాలయంలోనే మత్స్యసొసైటీ సభ్యుల నుంచి రూ.20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడడం చర్చనీయాంశమైంది.

**కీలకశాఖలకు అవినీతి మకిలీ..** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఈ ఏడాది సగటున నెలకో అవినీతి తిమింగలాన్ని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వరుసగా ఏసీబీకి పట్టుబడి ఉద్యోగాలు కోల్పోతున్నా మిగిలిన వారిలో ఏమాత్రం బెదురు ఉండడం లేదు. ఈ ఏడాది తాజాగా చరితారెడ్డి కేసుతో కలిపి 8 ఏసీబీ కేసు లు నమదవ్వగా, గత ఏడాది 11 కేసులు నమోదయ్యాయి. ప్రధానంగా విద్యుత్, రెవెన్యూ, పోలీసశాఖలోని అధికారులే ఏసీబీకి పట్టుబడుతున్నారు. అయితే మునిసిపల్, పట్టణ ప్రణాళిక, రిజిస్ట్రేషన్లు, ల్యాండ్ సర్వే శాఖల్లోనూ అవినీతి రాజ్యమేలుతుందనే ఆరోపణలు ఉన్నాయి. పలువురు బాధితులు నేరుగా ఫిర్యాదులు చేయలేక బతిమాలో, భంగపడో పనులు చేయించుకుంటున్నామని పలువురు చెబుతున్నారు.

**సగుటన నెలకో కేసు..** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2024లో 11 ఏసీబీ కేసులు నమోదు కాగా, ఈ ఏడాది ఇప్పటివరకు 8 కేసులు నమోదయ్యాయి. గురువా రం నాటి ఘటనలో జిల్లా స్థాయి అధికారే ఏసీబీకి పట్టుబడ్డారు. అయితే ఏసీబీకి పట్టుబడిన తక్షణం విధుల నుంచి సస్పెండ్ చేయగా, తిరిగి ఐదారు నెలల తర్వాత సస్పెన్షన్ ఎత్తివేయించుకొని మళ్లీ ఉద్యోగాల్లో చేరుతున్నారని, కోర్టుల్లోనూ కేసులు సంవత్సరాల తరబడి కొనసాగుతుండడంతో కఠిన చర్యలకు ఆయా శాఖలలో జాప్యం జరుగుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అంతేగాక ప్రజాప్రతినిధుల అండదండలతో ఏసీబీకి పట్టుబడ్డ అధికారులు సైతం మళ్లీ కీలక పోస్టింగులు పొందుతుండడంతో ఏసీబీ కేసుల్లో పట్టుబడిన సమయంలో కనిపించిన భయం, ఆతర్వాత ఉద్యోగుల్లో లేకుండా పోయిందనే అభిప్రాయం వెల్లడవుతోంది.

**ఈ ఏడాది కేసులు ఇలా..** జనవరి 12న సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో పీడీఎస్ బియ్యం అక్రమరవాణా కేసులో ఎస్ఐ సురేష్, కానిస్టేబుల్ నాగరాజు రూ.70వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. మార్చి 6న యాదాద్రి జిల్లా చౌటుప్పల్‌లో ట్రాన్స్‌కో ఏడీ శ్యాంప్రసాద్ ఓ ఫార్మాకంపెనీకి విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు, మీటర్ మార్చేందుకు రూ.70వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. ఏప్రిల్ 10న సూర్యాపేట జిల్లా చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డి బియ్యం అక్రమరవాణా కేసులో అరెస్టయిన వ్యక్తికి స్టేషన్ బెయిల్ ఇచ్చే అంశంలో రూ.10వేల లంచం తీసుకుంటూ పట్టుబట్టారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో నకిలీ వైద్యుల కేసు విషయంలో సూర్యాపేట సీఐ వీరరాఘవులు, డీఎస్పీ పార్థసారథి రూ.16లక్షల లంచం డిమాండ్ చేయగా, వారు ఏసీబీని ఆశ్రయించగా మే 12న రెడ్‌హ్యాండెడ్‌గా ఆధారాలతో సహా పట్టుకొని అరెస్ట్ చేశారు. పన్‌పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి రూ.8వేల లంచం తీసుకుంటూ జూన్ 26న ఏసీబీకి చిక్కాడు. జూన్ 26న హుజూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలంలో భూభారతి ఆపరేటర్ విజేతారెడ్డి రూ.12వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. జూలై 7న పౌరసరఫరాలశాఖ మిర్యాలగూడ డిప్యూటీ తహసీల్దార్ జావెద్ ఏసీబీకి పట్టుబట్టారు. బియ్యం అక్రమరవాణా కేసులో పట్టుబడిన మూడు వాహనాలకు రిలీజింగ్ ఆర్డర్ ఇచ్చేందుకు వాహన యజమానులను రూ.1లక్ష లంచం అడగ్గా, వారు ఇవ్వలేమని చెప్పినా వినకుండా కనీసం రూ.70వేలు ఇవ్వాలని డిమాండ్ చేసి రిలీజింగ్ ఆర్డర్ ఇవ్వకపోవడంతో వారు ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ అధికారులు జావేద్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్ట్ చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.

# భూ భారతి అమలు కావాలంటే.. జీపీవోల పాత్ర కీలకం

భాగంగా గ్రామ పాలన అధికారుల(జీపీవో)కు సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తొలి సీఎం మన బతుకులు మారుస్తారని మనమంతా నమ్మామన్నారు. రెవెన్యూ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరించిందంటూ గత కేసీఆర్ ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను దోచుకున్నది రెవెన్యూ ఉద్యోగులే అన్నట్లుగా చిత్రీకరించిందని ఆయన విమర్శించారు. భూమికి, తెలంగాణ ప్రజలకు విడదీయరాని అనుబంధం ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. చరిత్రలో భూమి చుట్టు జరిగిన ఉద్యమాలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పోడు భూముల పంపిణీ చేసిందని గుర్తు చేశారు. గత పాలకులు భూములను కొల్లగొట్టేందుకే ధరణిని తీసుకొచ్చారని ఆరోపించారు. భూ సమస్యలు పరిష్కారం కాకుండా మిమ్మల్ని బలి పశువులను చేశారంటూ ప్రజలను ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. ఆ పాపాలు బయటకు వస్తాయనే వీఆర్వో, వీఆర్ఏలను తొలగించారని వివరించారు. ధరణి అనే భూతాన్ని అంతం చేస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చామని.. అందుకు తగ్గట్టుగానే దానిని బంగాళాఖాతంలో కలిపేశామన్నారు. భూములు ఆక్రమించాలనుకున్న వారిని ప్రజలు తరిమికొట్టారని తెలిపారు. భూభారతి చట్టం పక్కాగా అమలు కావాలంటే జీపీవోల పాత్ర కీలకమని ఆయన స్పష్టం చేశారు. ఏదో తప్పు జరిగిందని రెవెన్యూ వ్యవస్థను రద్దు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. చిన్న తప్పు జరిగితే వ్యవస్థ మొత్తాన్ని రద్దు చేస్తారా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. గత పాలకులు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయిందని వ్యంగ్యంగా అన్నారు. మరి కాళేశ్వరం కూలినందుకు బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అంటూ ఆ పార్టీ అగ్రనాయకత్వాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఈ వేదికగా నిలదీశారు.

## గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా విశాఖ

గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా విశాఖపట్నం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. నగరంలోని రాడిసన్ బ్లూ హోటల్‌లో 'ఏషియన్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్' శుక్రవారం నిర్వహించిన ఇంటర్నేషనల్ మీడియేషన్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ పెడుతున్నదన్నారు. అదే సమయంలో వివిధ ప్రాంతాల్లో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీలను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రియల్ టైమ్ డేటా టెక్నాలజీని ఉపయోగించుకొని ఒక్క వాట్సాప్ ద్వారానే 700 సేవలు అందిస్తున్నామన్నారు.

# జర్మనీలో ఉపాధి అవకాశాలు

రాష్ట్రంలోని యువతకు జర్మనీలో ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం డెక్రా గ్రూప్‌తో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. 25 సంవత్సరాలకు పైగా అనుభవంతో ప్రపంచవ్యాప్తంగా 3వేల కంపెనీలకు సేవలందిస్తున్న డెక్రా ఆర్బిట్ భాగస్వామ్య సంస్థ ద్వారా వివిధ రంగాలకు చెందిన నిపుణులను జర్మనీకి పంపించడానికి శిక్షణ, రిక్రూట్‌మెంట్ కార్యక్రమాలను చేపడతామని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ, సీఈవో గణేశ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి శాఖకార్యదర్శి కోన శశిధర్, డెక్రా ఎక్స్‌పర్ట్ గ్రూప్ ఎండీ య్వోన్ బొలాచ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా?:

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. యూరియా గురించి ప్రశ్నిస్తున్న వారిని వేధిస్తున్నారని మండిపడ్డారు. యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా? అని అడిగారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో యూరియా కొరతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతు లక్ష్మణ్ యాదవ్ నిలదీశాడని పోలీసులు ఇంటికి వెళ్లి వేధింపులకు గురిచేశారని దుయ్యబట్టారు

కాంగ్రెస్ నాయకుడు ఫిర్యాదు చేయడమే ఆలస్యం అన్నట్టుగా పోలీసులు చట్టవ్యతిరేక చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. ఇలాంటి దారుణాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని అన్నారు.

పాలకుల మెప్పుకోసం ప్రజలను ఇబ్బంది పెడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనే విషయం గుర్తు పెట్టుకోవాలని కవిత హెచ్చరించారు.

# జిల్లాలో థర్మల్ ప్రాజెక్టు

**ఒక్కోటి 800 మెగావాట్ల చొప్పున.. నాలుగు యూనిట్లు**

**రూ.30వేల కోట్లు అవసరమని అంచనా**

ఆమదాలవలస నియోజకవర్గం సరుబుజ్జిలి మండలంలో థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణానికి ఏపీ జెన్‌కో సంస్థ ప్రభుత్వానికి ప్రతిపాదన పంపింది. వెన్నెలవలస వద్ద 3,200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఒక్కొక్కటి 800 మెగావాట్ల చొప్పున నాలుగు యూనిట్లను జెన్‌కో సొంతంగా నిర్మించనుంది. డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టును ఢిల్లీకి చెందిన దేశీఇన్ సంస్థ రూపొందించనుంది. ప్రాజెక్టు ఏర్పాటు చేసే ప్రాంతంలో టోపోగ్రఫికల్ సర్వే పనులను ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్‌కు అప్పగించింది. జియో టెక్నికల్ పరిశీలన పనులను ఆంధ్రా యూనివర్శిటీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహిస్తోంది. కొన్నాళ్ల కిందట అధికారులు సరుబుజ్జిలి మండలం చిగురువలస పంచాయతీలోని వెన్నెలవలస, శ్రీరాముడవలస, లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో భూములను పరిశీలించారు. అలాగే ఎమ్మెల్యే కూన రవికుమార్ కూడా కొన్నాళ్ల కిందట జెన్‌కో బృందంతో సమీక్ష నిర్వహించారు. థర్మల్ ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ.30వేల కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు.

మూలపేట నౌకాశ్రయానికి దగ్గరగా ఏర్పాటు చేస్తే ఒడిశా నుంచి సముద్రమార్గంలో బొగ్గు సులభంగా తీసుకునేందుకు తరలించేందుకు వెసులుబాటు.. సౌకర్యం ఉంటుందని అధికారులు గుర్తించారు. ఆమదాలవలస రైల్వేస్టేషన్ నుంచి రైల్వే స్లయిడింగ్ పనులకు అంచనాలు రూపొందించే పనులను రైట్స్ సంస్థకు బాధ్యతలు అప్పగించారు. అలాగే గత నెల 22న జెన్‌కో ఎమ్‌డీ చక్రధరరావు కూడా ఈ ప్రాంతంలో పర్యటించారు. వెన్నెలవలస వద్ద విద్యుత్ కేంద్రం నెలకొల్పేందుకు సుమారు రెండువేల ఎకరాలు భూ సేకరణ చేయాల్సి ఉందన్నారు.

# హాప్ హాప్.. టిప్ టాప్

## రూ.250తో కులాసాగా విహారం

## విశాఖలో 'డబుల్ డెక్కర్' టూర్

## పది పర్యాటక ఆకర్షణల వీక్షణ

రామకృషా? బీచ్ నుంచి తొట్లకొండ వరకు! మొత్తం పది పర్యాటక ప్రాంతాలు! ఎక్కడైనా ఎక్కొచ్చు... ఎక్కడైనా దిగొచ్చు! 24 గంటల్లో ఎన్నిసార్లైనా ప్రయాణించవచ్చు! కూల్‌కూల్‌గా ఏసీ బస్సు! డబుల్ డెక్కర్‌లో పై వరుసలో కూర్చుని విశాఖ అందాలు వీక్షించవచ్చు! ఆయా ప్రాంతాల వివరాలు చెప్పేందుకు బస్సులోనే టూర్ గైడ్! విద్యుత్ వాహనంలో... చప్పుడు లేకుండా సుఖమైన ప్రయాణం! ఇన్ని సౌకర్యాలుంటే టికెట్ ఏ వెయ్యి రూపాయలో ఉంటుందనుకుంటున్నారా? కానే కాదు! కేవలం రూ. 250తో విశాఖ అందాలు చూసే 'హాప్ ఆన్.. హాప్ ఆఫ్' పర్యాటక బస్సు అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం రెండు 'హాప్' బస్సులు తిరుగుతున్నాయి. ఏమేం చూడొచ్చు...: 'హాప్ ఆన్... హాప్ ఆఫ్' బస్సు ప్రయాణం రామకృషా? బీచ్‌లో మొదలవుతుంది. అక్కడి నుంచి... టీయూ-142 విమాన మ్యూజియం, కురుసుర సబ్‌మెరైన్, సీ హ్యారియర్, యూహెచ్-3హెచ్ హెలికాప్టర్ మ్యూజియం, విశాఖ మ్యూజియం, వీఎంఆర్‌డీఏ పార్క్, రోప్‌వే (కైలాసగిరి వెళ్లేవారికి), తెన్నేటి పార్క్, సాగర్‌నగర్ బీచ్, ఇస్కాన్ టెంపుల్, రుషికొండ వెంకటేశ్వరస్వామి ఆలయం, రుషికొండ బీచ్ మీదుగా తొట్లకొండ వరకు వెళుతుంది. మొత్తం 16 కిలోమీటర్లు... పది పర్యాటక ప్రాంతాలు!

**ఇదీ ప్రత్యేకత...** ఆయా పర్యాటక కేంద్రాల్లో నచ్చిన చోట దిగి.. తర్వాత... మళ్లీ వచ్చే 'హాప్ ఆన్ హాప్ ఆఫ్' బస్సు ఎక్కి.. మరో పర్యాటక ప్రాంతంలో దిగొచ్చు. ఇలా 24 గంటలపాటు ఎన్నిసార్లయినా.. ఎక్కడైనా ఎక్కి, దిగొచ్చు. ఒకసారి టికెట్ తీసుకుంటే చాలు. ఈ బస్సులు ఎక్కడున్నాయో తెలుసుకోవడానికి ప్రత్యేకంగా యాప్ తయారు చేస్తున్నారు. అది అందుబాటులోకి వచ్చే వరకు గైడ్ల మొబైల్ నంబర్లు ఇస్తున్నారు. వారికి ఫోన్ చేస్తే బస్సు ఎంతసేపట్లో వస్తుందో చెబుతారు. ఈ టికెట్లను బస్సులోనే తీసుకోవచ్చు. ఆయా పర్యాటక కేంద్రాల వద్ద టికెట్ కౌంటర్లను కూడా ఏర్పాటు చేశారు. పర్యాటకుల గుర్తింపు కార్డు చూసి టికెట్ ఇస్తారు.

**ఈవీ బస్సులో... కూల్‌గా!** గతనెల 29న సీఎం చంద్రబాబు విశాఖలో 'హాప్ ఆన్... హాప్ ఆఫ్' బస్సులు ప్రారంభించారు. ఈ విద్యుత్ బస్సులు మూడు గంటలు చార్జింగ్ చేస్తే 170 కిలోమీటర్లు నడుస్తాయి. బస్సులో కిందా, పైనా కలిపి 100 సీట్లు ఉన్నాయి. సెంట్రలైజ్డ్ ఏసీ ఉండే ఈ బస్సుల్లో గైడ్ ఉంటారు. ఆయా ప్రాంతాల విశేషాలను పర్యాటకులకు వివరిస్తారు.

# విజయవంతంగా గంగమ్మ ఒడికి గణనాథులు

## నిమజ్జన విజయోత్సవంలో కీలకంగా మున్సిపల్ యంత్రాంగం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరంలో వినాయక నిమజ్జనోత్సవాలు అంగరంగ వైభవంగా విజయవంతంగా పూర్తయ్యాయి. కేసి కెనాల్ వినాయక ఘాట్, స్టాంటన్‌పురం నిమజ్జన స్థలాల్లో భక్తులకు ఎటువంటి అంతరాయం లేకుండా నిమజ్జనం జరగేందుకు నగరపాలక సంస్థ విస్త ృత ఏర్పాట్లు చేసింది. గత నెల రోజులుగా కమిషనర్ పి. విశ్వనాథ్ గారి ఆదేశాలు, సూచనల మేరకు కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వర్తించారు. పారిశుద్ధ్య సిబ్బంది, ఇంజినీరింగ్ అధికారులు, ప్రత్యేక పర్యవేక్షకులు సమన్వయంతో పని చేశారు. ఘాట్ల వద్ద శుభ్రత, లైటింగ్, సౌండ్ సిస్టమ్, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్లు వంటి అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చారు. వినాయక ఘాట్ వద్ద 7 క్రేన్లు, స్టాంటన్‌పురం వద్ద 2 క్రేన్లు ఏర్పాటు చేశారు.

**16 చోట్ల తాగునీటి పాయింట్లు ఏర్పాటు చేశారు.** ప్రతి ఘాట్ వద్ద మూడు షిఫ్ట్‌ల వారీగా అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ నిర్వహించారు. కమిషనర్ భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేసేందుకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకంగా పారిశుద్ధ్య సిబ్బంది గత వారం రోజులుగా ఉదయం నుంచి రాత్రి వరకు, నిమజ్జనం రోజున షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వర్తించారు. చివరి విగ్రహం నిమజ్జనం వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శ్రమించారు. చెత్తా వెంటనే తొలగించి, ఘాట్ల వద్ద శుభ్రతను కాపాడారు. ప్రధాన రహదారులు సహా నగరమంతటా వందలాది కార్మికులు విధులు నిర్వర్తించారు. మున్సిపల్ సిబ్బందికి ప్రజల ప్రశంసలు లభిస్తున్నాయి. వారిది కేవలం విధి నిర్వాహణ మాత్రమే కాకుండా, సేవాభావంతో చేసిన క ృషి అని కొనియాడుతున్నారు. నగర అభివ ృద్ధి, పండుగల విజయవంతమైన నిర్వహణలో వారి పాత్ర కీలకమైనది.



# చంద్రగ్రహణం సందర్భంగా కొత్తూరు ఆలయం మూసివేత



**పాణ్యం, సెప్టెంబర్ 5, పల్లె వెలుగు:** మండల పరిధిలోని ఎస్, కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ఈనెల 7వ తేదీన ఆదివారం చంద్రగ్రహణం కారణంగా మధ్యాహ్నం నైవేద్యం అనంతరం 1:00 గంటకు మూసి వేయబడును అని ఆలయ ఈవో రామక ృష?, ప్రధాన అర్చకులు నారాయణ స్వామి, సురేష్ శర్మలు శుక్రవారం నాడు తెలిపారు. సోమవారం ఉదయం 5:00 గంటకు ఆలయ శుద్ధి,సంత్పోక్షణ ఏకాంత సేవలు అనంతరం భక్తుల పునఃదర్శనం అభిషేకములు యధావిధిగా కొనసాగించనున్నట్లు తెలిపారు.

# ప్రతిభ కనబరిచి టాప్ 2 నిలిచిన కెనరా బ్యాంక్ ఉద్యోగి నాగరాజు



**ఆదోని రూరల్ పల్లె వెలుగు సెప్టెంబర్ 5** కెనరా బ్యాంకులో కస్టమర్లకు సేవలు అందించడంతో ప్రతిభ కనబరిచి ఇండియాలోనే టాప్ టూ వ్యక్తి గా నిలిచాడు. ఆదోని పట్టణంలోని కెనరా బ్యాంక్( శ్రీనివాస్ భవన్ ఎదురుగ) లో పనిచేస్తున్న ఆదోని పట్టణానికి చెందిన నాగరాజు వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడంలో ఎంతో ప్రతిభను కనబరిచి దేశంలోనే పాన్ ఇండియా టాప్ 2 వ్యక్తిగా నిలిచాడు. కర్నూల్ రీజినల్ మేనేజర్, రీజినల్ ఆఫీసులో మీటింగ్ కి ఆహ్వానించారు. రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్ తమ సేవలను గుర్తించి రూ 10వేల క్యాష్ రివార్డులు చెక్కును అందజేస్తూ తమను శాలువా తో ఘనంగా సన్మానించారు. అనంతరం హెడ్ ఆఫీస్ నుండి సీఈవో మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ రాజు వీడియో కానారేన్స్ ద్వారా నాగరాజును అభినందిస్తూ మీ సేవలో ఇలా కొనసాగిస్తూ కస్టమర్లకు మరింత సేవలు కొనసాగించాలని మరిన్ని రివార్డులు, అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారన్నారు. పాన్ ఇండియాలో 2 ర్యాంక్ ప్రతిభ కనపరిచి తమ బ్రాంచ్ కి మంచి పేరు తెచ్చినందుకు ఆదోని కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ రాజేష్ రాజమోహన్, మేనేజర్ సురేంద్రబాబు సన్మానిస్తూ అభినందించారు. మును ముందు కూడా కస్టమర్లకు గృహ, వాహన, విద్య మరియి చాలా సేవలు కస్టమర్లకు మరిన్ని సేవలు అందించాలని కోరారు.

# గురుపూజోత్సవం లో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎంపీ

## తన ఎంపీ ల్యాడ్స్ నుంచి పార్లమెంట్ పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలకు రెండు కంప్యూటర్లను ఇస్తానన్న ఎంపీ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలకు తన ఎంపీ ల్యాడ్స్ నుంచి రెండు కంప్యూటర్లను కేటాయిస్తానని ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు...ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం లో విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత బాషా తో కలిసి ఆయన పాల్గొన్నారు...కార్యక్రమంలో భాగంగా ముందుగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాక ృష?న్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పించిన ఎంపీ, అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు... ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ తోనే తాను ఎంపీని ఆయనన్నారు...ఉపాధ్యాయుడిగా పని చేసిన తనకు టీచర్ల సమస్యలు తెలుసని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానన్నారు...ఇక రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ తీవ్రంగా క ృషి చేస్తున్నారన్నారు...ఈ కార్యక్రమంలో పాణ్యం ఎం.ఎల్.ఏ గౌరు చరిత, డీఈఓ శ్యామ్యూల్ పాల్, జెడ్పి సీఈఓ నాసర రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# ఎరువుల కొరత, సాగునీరు అందక రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.

**ప్రభుత్వం రైతన్నలను ఆదుకోవాలి.- ఎమ్మెల్సీ ఇసాక్ బాష, వైసీపీ నేతలు.**



**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్రంలో ఎరువుల కొరత, సాగునీరు అందక రైతన్నల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని, వెంటనే రైతన్నల కష్టాలను గట్టెక్కించాలని, ఎరువుల కొరత లేకుండా ప్రతి రైతుకు సాగుకు సరిపడా యూరియాను అందించాలని తక్షణమే ఆదుకోవాలని నంద్యాల ఎమ్మెల్సీ ఇసాక్ బాష, వైసీనేతలు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ ఆమీర్ బాష, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ ఆధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు పురుషోత్తం రెడ్డి, విజయశేఖర్ రెడ్డి, నంద్యాల మండల అధ్యక్షుడు బసవేశ్వరరెడ్డి, కౌన్సిలర్ ఆరిఫ్ నాయక్, దండె సుధాకర్, భాస్కర్ రెడ్డి, భక్తవత్సల రెడ్డి, ఎర్రన్న, మరియు రైతులు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, సమస్యలపై సమావేశం నిర్వహించి వాటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 9వ తేది రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సమస్యల పై ఎరువుల కొరతపై అన్ని జిల్లా కేంద్రాలలలో, మండల కేంద్రాలలో వైసీపీ నేతలు రైతులకు అండగా నిలిచి సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకొని జిల్లా కలెక్టర్లను వినతి పత్రం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాష పిలుపు నిచ్చారు. ఈ సందఠరేగా ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ... రైతేరాజు.. జై కిసాన్ ... జై జవాన్ అంటూ రైతులను దేశ ప్రజలు గుర్తిస్తే నేడు కూటమి నేతలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ సకాలంలో ఎరువులను, సాగునీటిని అందించలేక రైతన్నలను నష్టాల్లోకి కష్టాలోకి నెడుతున్నారని విమర్శించారు. రైతుల తరుపున నిలిచి వారి కష్టాలను తెలుసుకొనేందుకు వెళ్తున్న మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఆడుగడుగున అడ్డంకులు స ృష్టించి రైతులపై అక్రమ కేసులు బనాయించడం కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. యూరియా కొరత లేదని చెబుతున్న ప్రభుత్వం ఎంత స్టాక్ వచ్చిందో చెప్పడం లేదని, సీఎం చంద్రబాబు దోచుకో...దాచుకో అన్న స్లోగన్ పాటిస్తున్నాడని విమర్శించాడు. రైతులను పార్టీలకు ఆతీతంగా చూడాలని అన్నదాతలను ఆదుకోవాలని కోరారు. ఎరువుల కోసం రైతులు క్యూలైన్లో ఉంటే రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి రైతులను అవహేళనగా...పెళ్లి పంక్షన్లలో భోజనాలకు క్యూలైన్లో నిలబడతారే..ఎరువుల కోసం ఎందుకు నిలబడలేరని అవమానకరంగా రైతులను మాటాడటం వారిని ఆపహాస్యం చేయడమేనని అన్నారు. వైసీపీ నేతలు మాట్లాడుతూ... ఎరువుల కోసం రైతులు రోడ్డునపడ్డారని, రైతులు లేనిదే దేశం లేదని, అన్నదాతకు కష్టాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు లేనిదే రాజ్యం లేదని ..కూటమి ప్రభుత్వం రైతులను కన్నీరు పెట్టిస్తున్నారని, సమస్యలను పరిష్కరించి రైతులకు అండగా నిలవాలని కోరారు.

# ట్రంపు నిర్ణయాలకు వ్యతిరేకంగా టారిఫ్ ల పెంపునకు వ్యతిరేకంగా పోరాడుదాం




**నంద్యాల . సెప్టెంబర్ 05.పల్లె వెలుగు** :సెప్టెంబర్ ఆరవ తారీఖున అమెరికా అధ్యక్షులు ట్రంపు మన దేశానికి విధించిన సుంకాలకు వ్యతిరేకంగా ఈరోజు సిపిఐ కార్యాలయంలో సిపిఐ సిపిఎం పట్టణ కార్యదర్శులు కె ప్రసాద్ డి లక్ష్మణ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి నాగరాముడు సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మహమ్మద్ గౌస్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట లింగం ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు సిపిఎం నాయకులు రామరాజు పాల్గొని మాట్లాడుతూ భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50 శాతానికి పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ప్రకటించడం జరిగింది. ఈ ప్రకటన ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీలు నిరసనలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఆరవ తారీకు అనగా రేపు నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ సర్కిల్లో సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.అమెరికా అధ్యక్షుడు ట్రంపు నిర?యానికి వ్యతిరేకంగా ఈ నిరసన కార్యక్రమం ఉంటుందని అన్నారు.

# ఉత్తమ గురువు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



**దొర్నిపాడు సెప్టెంబర్ 5 పల్లె వెలుగు న్యూస్** ఆచార్యదేవోభవ సూర్తిదాత భారతదేశ రెండవ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష?న్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ సందఠరేగా దొర్నిపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలయాలు విద్యాలయాల యందు ఉత్తమ గురువుగా పేరు ప్రఖ్యాతలు పొందిన డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష? జయంతి వేడుకలను ఉపాధ్యాయ దినోత్సవంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు, ఈ సందఠరేగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రభాకరమ్మ, అంగనవాడి ఉపాధ్యాయురాలు ఉదయలక్ష్మిలు మాట్లాడుతూ,సర్వేపల్లి రాధాక ృష?న్ కి జై భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు,మహాపురుషుడు డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ జీవిత చరిత్ర ఉపాధ్యాయులకు ఆదర్శం అన్నారు, విద్యార్థులకు వినయం సంస్కారం వంటి విద్యతో భావి పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడి మీద ఉంది అన్నారు,సర్వేపల్లి రాధాక ృష?న్ విశిష్ట సేవలను కొనియాడుతూ అజ్ఞానం చీకట్లను తొలగించి జ్ఞానజ్యోతి వెలిగించేవాడే ఉపాధ్యాయుడు అన్నారు

# మఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక నబీ నగర్ ఓల్డ్ టౌన్ ప్రాంతంలో ఇక్రా స్కూల్ నందు మిలాద్-ఉన్-నబి సందఠరేగా ఆవాజ్ టీవీ మరియు కిమ్స్ హాస్పిటల్ కర్నూల్ వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందఠరేగా కార్డియాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ దాదాపుగా 200 మందికి ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఏకో పరీక్షలు చేసి రోగ నిర్ధారణ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన రావడం పట్ల ఆవాజ్ టీవీ నిర్వాహకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కొరకు ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ టీవీ ఎడిటర్ ఫిరోజ్,సోహైల్, కౌన్సిలర్లు ఆరిఫ్ నాయక్, సాదిక్,మైనార్టీ సంఘాల నాయకులు మహాబాషా, జుబేర్,సమీర్,అడ్వకేట్ సోహైల్ రాణ,హారిస్ బాషా,కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పెద్ద చింతకుంట గ్రామంలో సేంద్రీయ ఎరువుల వాడకంపై అవగాహన సదస్సు..



**ఆళ్లగడ్డ సెప్టెంబర్ 5 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామంలో శుక్రవారం రసాయనిక ఎరువుల వాడకంపై కలిగే అనర్థాలు.. సేంద్రీయ ఎరువుల వాడకం వల్ల కలిగే లాభాలపై రైతు సదస్సును నిర్వహించారు. వినూత్న మార్కెట్ డెవలప్మెంట్ ఆఫీసర్ చిన్న ఓబయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంటల సాగులో రసాయనిక ఎరువులు మోతాదుకు మించి వాడటం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రసాయనక ఎరువులు వాడడం వలన క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందని వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్. పి మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ చిన్న ఓబయ్య పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం రైతులకు సేంద్రియ ఎరువులనే వినియోగించాలని రైతులకు సూచనలు చేస్తున్నాయన్నారు. అన్ని రకాల పంటలలో అత్యధిక దిగుబడుల కోసం తమ కంపెనీ ద్వారా అన్ని రకాల ఉత్పత్తులను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు చిన్న ఓబయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, ఏ ఎస్ ఎం పట్నం మోహన్ కుమార్, అభివ ృద్ధి అధికారి చిన్న ఓబయ్య, సిబ్బంది, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# కర్నూలుకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని విస్తృత ఉద్యమం - మద్దతుగా సంతకాల సేకరణ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని కోరుతూ సాగుతున్న ఉద్యమం రోజురోజుకీ ఊపందుకుంటోంది. 'దామోదరం సంజీవయ్య జిల్లా సాధన సమితి' ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉద్యమం ప్రజల మద్దతుతో ప్రజా ఉద్యమంగా మారుతోందని సమితి నేతలు పేర్కొన్నారు.ఈ సందఠరేగా దామోదరం సంజీవయ్య జిల్లా సాధన సమితి గౌరవాధ్యక్షుడు నక్కలమిట్ట శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రామశేషయ్య, జిల్లా కన్వీనర్ జె.వి. క ృష?య్యలు మాట్లాడారు. ప్రజల కోరికను పాలకులు గౌరవించి, జిల్లాకు సంజీవయ్య పేరు పెట్టాలని వారు డిమాండ్ చేశారు.జిల్లా పరిషత్ ప్రాంగణం, రాజవిహార్ దర్గా ప్రాంతాల్లో సమితి సభ్యులు విస్త ృతంగా కరపత్రాలు పంపిణీ చేసి, సంజీవయ్య జిల్లాకు మద్దతుగా వేలాది సంతకాలను సేకరించారు. ఎస్.సి., ఎస్.టి. లాయర్ల ఫోరమ్ రాష్ట్ర నాయకుడు వై. జయరాజు కూడా ఈ ఉద్యమానికి మద్దతు తెలిపారు.అనంతపురం నుండి వచ్చిన 91 ఏళ్ల సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, దామోదరం సంజీవయ్యతో తనకున్న పరిచయాన్ని గుర్తు చేసుకుని, ఆయన సేవా గుణాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సమితి సలహాదారులు దామోదరం రాధాకృష?, పి. రంగస్వామి, డా. గోవర్ధన్, వర్మ, నాగేష్ యాదవ్ పాల్గొన్నారు.


# అంగన్‌వాడీ టీచర్ ప్రమోషన్ వివాదం – కోర్టు తీర్పును ధిక్కరిస్తున్న అధికారులపై తీవ్ర విమర్శలు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు జిల్లాలోని కందనాతి గ్రామంలో అంగన్‌వాడీ ఆయాగా పనిచేస్తున్న షేక్ ఫర్వజనాకు ప్రమోషన్ విషయంలో జరుగుతున్న జాప్యం, మరియు ఏపీ హైకోర్టు ఆదేశాలను అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఐసీడీఎస్ అధికారులు ఉద్దేశపూర్వకంగానే ఈ ప్రక్రియను ఆలస్యం చేస్తున్నారని, దీంతో ఫర్వజనాకు అన్యాయం జరుగుతోందని కందనాతి గ్రామ ప్రజలు, ముఖ్యంగా ఎస్సీ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వివరాల్లోకి వెళితే..** కందనాతి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ ఆయా షేక్ ఫర్వజనా గత 14 ఏళ్లుగా సేవలందిస్తున్నారు. గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్ టీచర్ పదవీ విరమణ చేయడంతో, ఆ స్థానంలో తనకు ప్రమోషన్ ఇవ్వాలని కోరుతూ ఆమె ఐసీడీఎస్ ఉన్నతాధికారులకు అర్జీ సమర్పించారు. ఫర్వజనా ఒరియెంటల్ సెకండరీ స్కూల్ (ఢిల్లీ) నుంచి 10వ తరగతి వరకు చదువుకున్నారని, నిబంధనల ప్రకారం ఆమెకు టీచర్ ప్రమోషన్ ఇవ్వాలని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. అయితే, గత 11 నెలలుగా ఈ ఫైలుపై ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆమె అన్యాయం జరిగిందని భావించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయం 26/07/2025 తేదీన దినపత్రికలలో కూడా వార్తలుగా వచ్చాయి. ఫర్వజనా అభ్యర్థనపై విచారణ జరిపిన హైకోర్టు, %ఔా. చీశీ%. 14493/2025 కింద తగు ఆదేశాలు జారీ చేసింది.

**కోర్టు ఆదేశాలు ఉన్నా.. పట్టించుకోని అధికారులు**

హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, యెమ్మిగనూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారులు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే ఫర్వజనా ప్రమోషన్ ఫైలును ముందుకు పంపకుండా అడ్డుకుంటున్నారని, ఇది హైకోర్టు తీర్పును ధిక్కరించడమేనని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై ఎస్సీ కాలనీ ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన పీడీ మేడమ్ అయిన ఫర్వజనా సమస్యను పరిష్కరించి, ప్రమోషన్ ఫైలుపై సంతకాలు చేసి ఆమెకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ఈ విమర్శల నేపథ్యంలో, కర్నూలు జిల్లా కలెక్టర్ ఈ విషయంపై ప్రత్యేక చొరవ తీసుకుని, ఫర్వజనాకు న్యాయం చేయాలని కందనాతి గ్రామ ప్రజలు కోరుతున్నారు. కోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయని అధికారుల తీరుపై ప్రభుత్వం ద ృష్టి సారించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



IN THE HIGH COURT OF ANDHRA PRADESH :: AMARAVATI
(Special Original Jurisdiction)
THURSDAY, THE NINETEENTH DAY OF JUNE
TWO THOUSAND AND TWENTY FIVE
PRESENT
THE HONOURABLE SRI JUSTICE CHALLA GUNARANJAN
WRIT PETITION NO: 14493 OF 2025

Between:

Shaik Parjana, W/o Nabi Rasool, Age 38 years, Occ: Anganwadi Helper, R/o H.No. -79-3, Kandanathi Village, Yemmiganur Mandal, Kurnool District, A.P.

...PETITIONER(S)

AND

1. The State of Andhra Pradesh, Rep by its Principal Secretary, Women Development and Child Welfare Department, Secretariat Buildings, Velagapudi, Amaravathi, Guntur District, Andhra Pradesh.
2. The Director of Women and Child Welfare, Women Development and Child Welfare Department, Jampani Towers, Amaravati Rd, Opp. Narayana School, Bharathpet, Potti Sri Ramulu Nagar,Postal Colony, Guntur, Andhra Pradesh.
3. The District Collector, Kurnool, Kurnool District, A.P.
4. The Project Director, ICDS, Kurnool District, Andhra Pradesh.
5. The Sub-Collector, Adoni, Kurnool District, Andhra Pradesh.
6. The Child Development Project Officer (CDPO), Yemmiganur, Kurnool District, Andhra Pradesh.

...RESPONDENTS

Petition under Article 226 of the Constitution of India praying that in the circumstances stated in the affidavit filed therewith, the High Court may be pleased to issue a Writ of Mandamus or any other appropriate Writ Order or direction declaring the respondents 2 to 6 in not considering the

# రసాయనిక ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలపై రైతు సదస్సు



**దొర్నిపాడు సెప్టెంబర్ 5 పల్లె వెలుగు న్యూస్** రైతులు సాగుచేసే పంటల సాగులో రసాయనకఎరువులను మోతాదుకు మించి వాడడం వల్ల ఆహార ఉత్పత్తులువిసతుల్యం అవుతున్నాయని ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు తెలియజేశారు, వాటి వల్ల వచ్చే నష్టాలపై రైతులతో సదస్సు ఏర్పాటు చేసి రైతులకు వివరించారు, అదేవిధంగాసేంద్రీయ ఎరువుల వినియోగం ద్వారా చక్కని భూసార పరిరక్షణ పొందవచ్చుని ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది తెలియజేశారు. దొర్నిపాడు మండలం లోని డబ్ల్యూ .గోవిందిన్నె గ్రామంలో శుక్రవారం సేంద్రీయ ఎరువుల వాడకం గురించి రైతు సదస్సును నిర్వహించారు. వీఏఎల్ ఆగ్రో టెక్ మార్కెట్ డెవలప్మెంట్ ఆఫీసర్ చిన్న ఓబయ్య ఆధ్వర్యంలో రైతుల పొలాల వద్దకు వెళ్లి రసాయనిక ఎరువుల వాడకంపై కలిగే అనర్థాలను వివరించారు. పంటల సాగులో రసాయనిక ఎరువులను మోతాదుకు మించి వాడటం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ ఎరువుల వాడకంపై కలిగే ప్రయోజనాలను గురించి రైతు సదస్సుల ద్వారా వివరిస్తున్నాయని అభివ ృద్ధి అధికారి ఓబయ్య అన్నారు. పంట దిగుబడులు చక్కగా ఉండాలంటే సేంద్రియ ఎరువుల వాడకం మేలు అనిచిన్న ఓబయ్య రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# జగన్ రెడ్డి గారు గళం విప్పాలి



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 5:** వైయస్సార్ పార్టీ అధినేత పులివెందుల ఎమ్మెల్యే ఈనెల 18 నుండి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో పాల్గొని గళం విప్పాలని రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి పటాన్ అన్వర్ ఖాన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలలో మీ ఎమ్మెల్యేలు కూడా పాల్గొని ప్రజల కోసం వారి సమస్యల కోసం గళం విప్పాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో 11 సీట్లు ఎమ్మెల్యేలుగా గెలిపిస్తే మీరు ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించిన అసెంబ్లీకి హాజరు కాకుండా ప్రజా సమస్యలను తెలియజేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రవర్తిస్తే మీరు త్వరలోనే మాజీ ఎమ్మెల్యేగా మిగిలిపోతారని అన్నారు. శాసనసభకు 60 రోజులు గైరాజరైతే ఎమ్మెల్యే సభ్యత్వం రద్దు అయిపోతుందన్న విషయం మన చట్టం తెలియజేస్తూ ఉందని కనుక పులివెందుల ఉప ఎన్నిక తో పాటు మిగతా శాసనసభ్యులు కూడా సభ్యత్వం కోల్పోకుండా ఉండాలంటే మీరు శాసనసభలో పాల్గొని ప్రజా సమస్యలను ప్రస్తావిస్తే బాగుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకుని పోయి పోరాటం చేయవలసిన మీరే అసెంబ్లీకి హాజరు కాకుండా మిమ్మల్ని ఎన్నుకున్న ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయడం మంచిది కాదన్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని పదేపదే అడగడం సిగ్గుచేటు అయిన విషయమని అన్నారు. ప్రతిపక్ష హోదా అనేది ప్రజలు ఇచ్చే తీర్పుపై ఆధారపడి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి అమరావతి వెలుగొండ ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టు అనేక సమస్యలతో ఈ రాష్ట్రం ఇబ్బందులకు గురి అవుతూ ఉంటే చేదోడువాదోడుగా సహకరించాల్సింది పోయి అటు అమరావతిని ఇటు ప్రాజెక్టులను సర్వనాశనం చేసుకుంటూ పోతుంటే ప్రజలు మీకు రేపు మీ పార్టీకి పుట్టగతులు లేకుండా చేస్తారని గుర్తించాలని అన్వర్ ఖాన్ పేర్కొన్నారు.

# శివరామకృష్ణ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని శివరామక ృష? పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ మల్లెల శ్రీను ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాక ృష?న్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాక ృష?న్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయ వ ృత్తి మహోన్నతమైనదని,ఉన్నత విలువలతో కూడిన,పవిత్రమైన ఉపాధ్యాయ వ ృత్తికే వన్నె తెచ్చిన ఆదర్శప్రాయుడైన డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు.ప్రతి వ్యక్తి తాను ఎదగటానికి తోడ్పడిన తన జీవితంలో ఉన్నతస్థాయికి చేరటానికి మార్గనిర్దేశం చేసిన గురువును మర్చిపోకూడదన్నారు. గురువు శిష్యులను తమ కన్నబిడ్డలకంటే ఎక్కువ ఆదరణ, ప్రేమను అందించి వారు ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి తాను నిచ్చెనమెట్లుగా మారతారన్నారు. అటువంటి ఉపాధ్యాయులను గౌరవిస్తూ విద్యార్థులే ముందుడి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు చేయటం వారికి గురువులు పట్ల ఉన్న భక్తితత్పరత అర్థమౌతుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి, మెమెంటోలు అందజేశారు. విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.

# రాయల్ నారాయణ పాఠశాలలో ఘనముగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల పట్టణంలోని స్థానిక రాయల్, నారాయణ పాఠశాలలలో ఘనంగా ఉపాధ్యాయులు దినోత్సవం స్థానిక నబి నగర్ లోని రాయల్ స్కూల్లో ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అయినటువంటి యాకూబ్ మరియు పాఠశాల కరస్పాండెంట్ ఇషాక్ వలి, ఇందిరా ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష? చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డైరెక్టర్ యాకూబ్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష? జీవిత విశేషాలను స్మరించుకున్నారు. సమాజంలో అన్ని వ ృత్తుల కెల్లా ఉన్నతమైన వ ృత్తి ఉపాధ్యాయుల వ ృత్తి అటువంటి ఉపాధ్యాయ వ ృత్తి స్వీకరించిన ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పనిచేసే తమ పాఠశాల అభివ ృద్ధికి తమ విద్యార్థుల సర్వ సర్వోత్తముఖాభివ ృద్ధికి క ృషి చేయాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ ఇషాక్ వలి మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించిన విద్యా ద్వారానే తాను కూడా ఈ స్థాయికి చేరుకున్నానని, ఉపాధ్యాయులు చూసిన మార్గంలో ప్రతి ఒక్కరు నడిచి బంగారు భవిష్యత్తు పునాదులు వేసుకోవాలని సూచించారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఇందిరా 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయుని వ ృత్తిలో పనిచేయడం జరిగింది. అనంతరం రాయల్ పబ్లిక్ స్కూల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా రశిద, చాందిని, నారాయణ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా దివ్య, హేమలత పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించడం జరిగింది. అప్పుడు తరుపున రాయల్ పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా శారద, నారాయణ పాఠశాల నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా హుస్సేన్ భాషను ఎంపిక చేయడం జరిగింది. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనటువంటి వారిని పాఠశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో రిజ్వాన, శిరీష, రేష్మ, సుమతి, జయ, తులసి, అనురాధ, మహేశ్వరి, మల్లేష్, రామచంద్రుడు పాల్గొనడం జరిగింది.




# సిఐటియు నూతన కమిటీ ఎన్నిక



**పల్లెవెలుగు– కోసిగి.** సిఐటియు కోసిగి మండల నూతన కమిటీ కన్వీనర్ గా రాముడు ఎన్నికున్నారు. శు క్రవారం సిఐటియు మండల మహాసభలో హెబ్సిబా రాణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.డి అంజిబాబు హాజరయ్యారు.ఈ సభ ను ఉద్దేశించి మాట్లాడుతూ పాలకవర్గాలు కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి , పెట్టుబడిదారుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. కార్మికులకు , కనీస వేతనాలు అమలు చేయడం లేదని , ఉద్యోగ భద్రత కల్పించడం లేదని , ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా పోరాట సాధించుకునే కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్లను తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని, రాష్ట్రాల ద్వారా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తీసుకొస్తుందని విమర్శించారు. ఉచిత బస్సు కారణంగా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని , ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై కార్మికులు ఐక్యంగా పోరాడాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు కోసిగి మండలం నూతన కన్వినింగ్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సిఐటియు మండల కన్వీనర్ గా రాముడు , కో కన్వీనర్ గా హెబ్సిబా రాణి , వెంకటమ్మ , కమిటీ సభ్యులుగా లూసమ్మ , వరలక్ష్మి , సుజాత , వెంకటేష్ , గుర్రం.వీరేష్ , ఈరన్న , మధుసూదన్ , రామలింగ లను ఎన్నుకున్నారు...

# ప్రవక్త జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** ముహమ్మద్ ప్రవక్త జయంతి మీలాద్ ఉన్ నబీ పండగ పురష్కరించుకొని ఆల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీమ్ ఆధ్వర్యంలో జి.యస్.ఆర్ హాస్పిటల్ వారి సహకారం తో నందమూరి నగర్ లోని యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఆల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీమ్ తెలిపారు. ఈ వైద్య శిబిరానికి జి.యస్.ఆర్ హాస్పిటల్ డాక్టర్ ఎం.మహమ్మద్ రఫీ, ఎముకల, కీళ్ల శాస్త్ర చికిత్స నిపుణులు మరియు డాక్టర్ అరిఫా భాను, మానసిక వైద్యానిపుణురాలు స్వయంగా పాల్గొని దాదాపు 200 మందికి ఉచితంగా వైద్యం చేసి మందులను పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్ ముహమ్మద్ రఫీ మాట్లాడుతూ మీలాద్ ఉన్ నభీ సందరమేుగా నందమూరి నగర్ లోని పేదలకు ఉచిత వైద్య సేవలు చేయడానికి అవకాశం కల్పించిన ఆల్ మదద్ ఫౌండేషన్ ఛైర్మెన్ ఆకుమల్ల రహీమ్ కి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ మానవ సేవయే మాధవ సేవ అని, భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు ఈ ప్రాంతములో చేస్తాము అని తెలిపారు. డాక్టర్ అరిఫా భాను మాట్లాడుతూ నేటి విద్యార్థులు,మరియు యువకులు మాదకద్రవ్యలకు బానిసలూ మారి తమ విలువైన జీవితాన్ని పాడుచేసుకొని అనేక మానసిక రోగాలా బారినపడుతున్నారు. వారిలో అవగాహనా కల్పిస్తూ సమాజములో ఉన్నంతంగా, ఆదర్శవాంతమైన జీవితాన్ని గడిపేవిధముగా అవగాన కల్పించాల్సిన భాధ్యత మన అందరిమీద ఉన్నదని అందులో భాగంగా నేడు ఈ ఉచిత వైద్య శిభిరం ముఖ్య ఉద్దేశ్యం అని తెలుపుతూ ఆల్ మదద్ ఫౌండేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆల్ మదద్ ఫౌండేషన్ చైర్మన్ ఆకుమల్ల రహీమ్, ఆల్ మదద్ కంప్యూటర్ సెంటర్ ఇంచార్జి రహంతుళ్ళ, ఆల్ మదద్ ఫౌండేషన్ సభ్యులు నబి రసూల్, ముహమ్మద్ రఫీ, సిద్ధిక్, ముహమ్మద్ ఉమర్ ఫరూక్, యూనివర్సల్ స్కూల్ ఇంచార్జి హెచ్ మ్ రాజు నాయక్, టీచర్లు ఖాతిజ భి, సల్మా, కౌసర్ జి.యస్.ఆర్ హాస్పిటల్ ఎముకలు, కీళ్ళ శాస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ మరియు మానసిక వైద్యానిపుణురాలు డాక్టర్ అరిఫా భాను, ఉస్మానే గని మస్జీద్ కమిటీ ప్రెసిడెంట్ షబ్బీర్, జమాతే అమీర్ సాబ్ చాంద్ బాషా, ఉస్మానే గని మస్జీద్ జనరల్ సెక్రటరీ ఫయాజ్ ఖాన్ ,, జి.యస్.ఆర్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ శేఖర్, మరియు జి యస్ ఆర్ హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రం- 2 లో భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత రాధాక ృష?న్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ..ప్రతి ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాక ృష?న్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సర్వేపల్లి రాధాక ృష?న్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లక్ష్మీనారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయురాలు, రోషన్ బేగం ఘనంగా

## ఆదోని బిజెపి సౌత్ జోన్ కార్యదర్శి పగడాల కిరణ్ కుమార్.

**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 5** ఆదోని శాసనసభ్యులు, పి.వి.పార్థసారథి ఆదేశాల మేరకు భారతదేశ రెండవ రాష్ట్రపతి, మహాన్ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష? జయంతి సందరరేగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని కోట్ల విజయభాస్కర్ రెడ్డి నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా కోట్ల విజయభాస్కరరెడ్డి నగర్ లో ఉన్నటువంటి ఉపాధ్యాయురాలు రోషన్ బేగం ఆదోని సౌత్ జోన్ ప్రధాన కార్యదర్శి పగడాల కిరణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. గురువులు,పిల్లల భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేసి, బంగారు భవిష్యత్తు వైపు నడిపిస్తారని పేర్కొంటూ ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల త్యాగమే సమాజ అభ్యున్నతికి మూలస్థంభ మని తెలిపారు.ఈ సందరరేగా బీజేపీ కార్యకర్త పగడాల అజయ్‌కుమార్ పుష్పకుచ్చం సమర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, పేరెంట్స్, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కులు కాలరాసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలి





## సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

## ఈనెల 13న కర్నూలు నందు జరుగు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

**నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 5** భారతదేశంలో వివిధ ప్రభుత్వ ,ప్రైవేట్ రంగాలలో పనిచేసే కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష? తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన నందవరం బస్టాండ్ సమీపంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష యూనియన్ నాయకులు ఉరుకుందు అధ్యక్షతన నిర్వహించిన సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని, సాధారణ, మధ్యతరగతి కుటుంబాలను పట్టించుకోకుండా ప్రజలపై వివిధ రకాల పన్నుల రూపేణ అధిక భారాలను మోపుతున్నారన్నారు , దేశంలో కార్పొరేట్ రంగ శక్తులను పెంచి పోషిస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల తమ మొండి వైఖరి విధానాలకు స్వస్తి పలకాలని అని పేర్కొన్నారు. కార్మికులకు ప్రస్తుతం మార్కెట్ ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత , ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించే ఈపిఎఫ్, ఈఎస్ఐ, తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికుల సమస్యలను పరిష్కారానికి మనమంతా ఐక్యంగా పోరాటం తద్యమన్నారు. అనంతరం ఎమ్మిగనూరు తాలూకా సిఐటి కార్యదర్శి రాముడు మాట్లాడుతూ ఈనెల 13న నిర్వహిస్తున్న అంగన్వాడి జిల్లా మహాసభలను ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలన్నారు. అదేవిధంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో పనిచేసే సంఘటిత, అసంఘటిత కార్మికులంతా ఏకం కావాలని, అంతేకాకుండా మనమంతా ఒకే తాటి మీద నడుస్తూ ప్రభుత్వము స్పందించి మన సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తే తప్ప ప్రభుత్వము మన సమస్యలను పరిష్కరించదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష?, తాలూకా బాధ్యులు రాముడు ల ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల కన్వీనర్ గా ఉరుకుందు (ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ), కమిటీ మెంబర్స్ గా పద్మ (అంగన్వాడి), పుణ్యవతి (ఆశా), భాగ్యమ్మ (అంగన్వాడి), మంజుల (ఆశా), ఆనందు (పంచాయతీరాజ్), కోదండ (వీఆర్ఏ), శారద (ఆశా), తులసమ్మ (అంగన్వాడి), భాష (ఏపీ ఎస్ఎస్ఏ), హేమలత (అంగన్వాడి), లక్ష్మీదేవి (వి ఆర్ ఏ)లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష?, తాలూకా బాధ్యులు రాముడు, అంగనవాడి వర్కర్స్, ఆయాలు, ఆశా వర్కర్స్, పంచాయతీ కార్మికులు, సమగ్ర శిక్ష, మధ్యాహ్నం భోజన కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 5** ఎమ్మిగనూరు పట్టణంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందరరేగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఆయా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జామియా మసీద్ నుండి ముస్లిం సోదరులు జెండా చేతబట్టి నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక జామియా మసీద్ నుండి ముస్లిం సోదరులు జెండా చేతబట్టి నారే తక్బీర్ అల్లాహు అక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. జామియా మసీదు, ఖునీ పంజా మైదానం, సున్నం బట్టి మసీదు, గోనెగండ్ల రోడ్డు, హాఫిజ్ మసీదు, గాంధీ సర్కిల్, సోమప్ప సర్కిల్ మీదుగా తిరిగి జామియా మసీ దు వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముస్లిం సోదరులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నా రు. జామియా కమిటీ సభ్యులు జామియా మసీద్ మౌలానా మహబూబ్ జిలాని సాబ్. మౌలానా హైరుల్లసాబ్ . మౌలానా అబ్దుల్ హమీద్ సాబ్. మౌలానా హనీఫ్ సాబ్. మౌలానా రోషన్ సాబ్ పాల్గొన్నారు

## ఆదోని జిల్లా సాధన పోరులో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు రావాలి

## ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గురువులకు సన్మాన కార్యక్రమం.




**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ ఐదు** ఆదోని జిల్లా ఏర్పాటు కోసం జరిగే పోరులో ఉపాధ్యాయ లోకం ముందుకు రావాలని ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక తరపున విజ్ఞప్తి చేయడం జరిగింది. మద్దతు తెలిపిన ఎస్ టి యు కు ధన్యవాదములు తెలపడం జరిగింది. ఈ రోజు ఆదోని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయు నాయకత్వంలో వెంకన్న పేట పురపాలక ప్రాథమిక పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులు నాగేంద్రప్ప అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆదోని జిల్లా ఎందుకు అవసరమో,ఆదోని భావితరాల కోసం ఆదోని యువత కోసం,ఆదోని భవిష్యత్తు కోసం ఆదోని యొక్క అన్ని సమస్యల పరిష్కారానికి ఆదోని జిల్లా ఏర్పాటు ఎందుకు అవసరమో వివరించడం జరిగింది. అదేవిధంగా పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు జరిపిన సన్మానంలో వారి శేష జీవితము సుఖ సంతోషాలతో,ఆరోగ్యంగా గడవాలని శుభాభినందనలు అందచేయడం జరిగింది. కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన ఐక్యవేదిక కన్వీనర్ ఎ.నూర్ అహ్మద్,జిల్లా సమితి నాయకులు నరేంద్ర యాదవ్,నాగరాజు,హాఫీజ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులే మార్గదర్శకులు ప్రిన్సిపాల్ డాక్టర్ శివారెడ్డి



**ఆదోని, అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 5,** ఆదోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల సేవలు, సమాజ నిర్మాణంలో వారి పాత్ర, విద్యార్థుల భవిష్యత్ రూపకల్పనలో వారి మార్గదర్శకతపై ఉపన్యాసాలు సాగాయి. ఈ సందరరేగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ %--% “ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పేవారు కాదు, విద్యార్థులను ప్రేరేపించి వారి లక్ష్యాలను చేరుకునే దిశగా నడిపించి, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు” అని కొనియాడారు. జంతుశాస్త్ర విభాగాధ్యాపకులు జే. ప్రభాకర్, ఆంగ్ల అధ్యాపకులు నరసింహులు సహా పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేస్తూ, వారి మార్గదర్శకత్వమే తమకు సూర్తి అని పేర్కొన్నారు. ఉత్సాహంగా సాగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య అనుబంధం మరింత బలపడిందని కళాశాల వర్గాలు తెలిపాయి.

# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి - సిఐటియు

## ఉచిత బస్సులతో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలి



**ఆదోని, అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 5,** పట్టణంలోని సుందరయ్య భవనంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు నాయకులు హనుమంతు అధ్యక్షత వహించగా, తిప్పన్న, పిఎస్ గోపాల్ ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందరరేగా మాట్లాడిన వారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరచిపోయిందని విమర్శించారు. ఉచిత బస్సుల వల్ల వేలాది మంది ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్, పెన్షన్, బ్యాంకు రుణాలు వంటి సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర రవాణా చట్టం ద్వారా భారీ చలానాలతో ఆటో డ్రైవర్లపై భారాలు మోపుతోందని తీవ్రంగా విమర్శించారు. ఆటో డ్రైవర్లు ఐక్యంగా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందరరేగా ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. బి. హనుమంతు అధ్యక్షుడిగా, జి. శంకర్ కార్యదర్శిగా, గోవిందు, వీరారెడ్డి, సుధాకర్ సహాయ ఉపాధ్యక్షులుగా, నాగభూషణం, లింగారెడ్డి, వీరారెడ్డి సహాయ కార్యదర్శులుగా, బి. రవి కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# నల్లమల ఘాట్ రోడ్డులో ప్రమాదం



**మహానంది, పల్లె వెలుగు** నంద్యాల-గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల ఘాట్ రోడ్డు మోత్కమాన్ రైల్వే వంతెన సమీపంలోని దిమ్మల మలుపు వద్ద శుక్రవారం ఉదయం లారీ అదుపుతప్పి కొండ చరియలను ఢీకొంది. గిద్దలూరు నుంచి కర్రల లోడుతో నంద్యాలకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికులు తెలిపారు. ఈ ఘటనలో అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు.

# ఆదోని వాసుకి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డ్

## డాక్టర్ మధుసూదన్ కు జాతీయ అవార్డు.






**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 5** సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ అలహాబాద్ నందు సాంఖ్యక శాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యులుగా పని చేస్తున్న డాక్టర్ మధుసూదన్ కు ఈ జాతీయ అవార్డు లభించింది. అంతర్జాతీయ మరియు జాతీయస్థాయిలో వివిధ పరిశోధనలు, వ్యాసాలు, స్టాటిస్టిక్స్ పుస్తకములు మరియు అగ్రికల్చర్ స్టాటిస్టిక్స్ పేటెంట్లు చాలా తక్కువ సమయంలో సాధించారు. రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన అధ్యాపక బృందంతో ఎన్నో పరిశోధనలో గణనీయమైన కృషి చేశారు ఆయన చేసిన అత్యుత్తమ పండిత కృషికి గుర్తింపుగా డాక్టర్ మధుసూదన్ కు తెలుగు పుస్తక అవార్డు ద్వారా ఈ గౌరవనీయమైన విజయాన్ని పొందారు. ఈ సందరరేగా తోటి సహాయ ఆచార్యులు విద్యార్థులు మరియు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో ఘనంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం...

**పల్లెవెలుగు దినపత్రిక** గడివేముల నంద్యాల జిల్లా గడివేముల మండలం లో శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాఠశాల . శ్రీ %వీ. దీ. చీ%. రాఘవేంద్రరావు , %వీ%. సుజాత మేడం మరియు పాఠశాలలో పూర్వ విద్యార్థి మరియు ఆధ్యాపకుడిగా పని చేసిన బాలన్న వేదికను అలంకరించారు. ముందుగా ఉపాధ్యాయ దినోత్సవం గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్రరావు మాట్లాడుతూ భారత దేశ మాజీ రాష్ట్రపతి గొప్ప తత్వవేత్త విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష?న్ పుట్టినరోజు సందరరేగా గురువుల గొప్పతనాన్ని వారి సేవలను గౌరవించడానికి కృతజ్ఞతలు తెలియజేయడానికి జరుపుకుంటారు. ఈరోజు ఉపాధ్యాయ నిస్వార్థ సేవ జ్ఞానాన్ని పంచడంలో వారి కృషికి కృతజ్ఞతలు తెలిపేందుకు అంకితం చేయబడింది. విద్యార్థులకు జ్ఞానాన్ని అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైంది. విద్యార్థి జీవితాన్ని సరైన దారిలో పెట్టేది గురువు ఆస్థానం ఒక టీచర్ కే దక్కుతుంది అని మాట్లాడటం జరిగినది. పాఠశాలలో గత 12 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులైనటువంటి శ్రీ కొమ్ము శేఖర్ సార్ మరియు బి.ఎస్. షర్మిల మేడం పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానం చేయడం జరిగినది. తర్వాత ఉపాధ్యాయ దినోత్సవం సందరరేగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు జరిపిన ఆటల పోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం బహుమతి ప్రధానం చేయడం జరిగినది. తర్వాత ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగినది. చివరగా ప్రతి టీచర్ కి గుర్తుండే విధంగా పాఠశాల యాజమాన్యం అందరికీ ఒక చిరుకానుక ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో, ఎం. రాఘవేంద్రరావు,సుజాత మేడం బాలన్న సార్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవం చాలా ఘనంగా ఒక గొప్ప పండుగలా జరిపారు.



# మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ఉపాధ్యాయునికి సన్మానం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 5:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మ దినోత్సవంతోపాటు ఉపాధ్యాయ దినోత్సవం సందరరేగా జిల్లాస్థాయిలో ఉపాధ్యాయుడుగా రాష్ట్ర మంత్రి,నంద్యాల జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉపాధ్యాయుడు అవార్డును అందుకున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో ని సిద్దిక్ ఎయిడెడ్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉర్దూ టీచరుగా పనిచేస్తున్న పి హుస్సేన్ సాహెబ్ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక అయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవం సందరరేగా శుక్రవారం నంద్యాలలో జరిగిన సమావేశంలో రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ చేతులమీదుగా హుస్సేన్ సాహెబ్ ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును అందుకున్నారు. ఈ సందరరేగా మంత్రి,కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి ఆయనను సన్మానించి సత్కరించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడు గా హుస్సేన్ సాహెబ్ ఎంపిక కావడం బండి ఆత్మకూరు మండలంలో ఇదే ప్రథమమని చెప్పవచ్చు. హుస్సేన్ సాహెబ్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం పట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖతీబ్ అబ్దుల్ సలాం, మహమ్మద్ హుస్సేన్ తో పాటు మండల విద్యాశాఖ అధికారులు మోహన్ రెడ్డి యశోద శ్రీనివాసులు తదితరులు హుస్సేన్ సాహెబ్ కు అభినందనలను తెలియజేశారు.

# ఉపాధ్యాయుల దినోత్సవమును వైభవో పేతముగా జరుపుకున్న బాల అకాడమీ విద్యాసంస్థలు.

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ రవీంద్ర హై స్కూలు లో 05-09-2025 వ తేదీన అనగా శుక్రవారము ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనముగా చేసుకోవడము జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ రవీంద్రనాథ్ , కరస్పాండెంట్ మాధవీ లత, ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ గొప్ప గురువైన డాఎఎ సర్వేపల్లి రాధాకృష?న్ జయంతిని మన ఉపాధ్యాయుల దినోత్సవముగా జరుపుకుంటున్నాము. ప్రతి ఉపాధ్యాయుడు సమాజానికి మంచి పౌరులను అందించాలని, గురువు యొక్క విశిష్టతను గురించి అందరికి అర్థమయ్యేలా వివరించడము జరిగినది. పాఠశాల ఉపాధ్యాయులందరూ ఆటలు, పాటలు, ప్రసంగాల ద్వారా కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ , కరస్పాండెంట్ , ప్రిన్సిపాల్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బి నాగిరెడ్డిపల్లి గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు.



**రుద్రవరం. పల్లె వెలుగు :** మండలంలోని బి నాగిరెడ్డి పల్లి గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేశారు. పేరూరు మజార గ్రామం అయిన నాగిరెడ్డిపల్లి గ్రామంలో చాలా రోజుల నుంచి వీధిలైట్లు వెలగడం లేదని గ్రామస్తులు సర్పంచ్ కోనేటి దేవదానంకు తెలుపగా ఆయన స్పందించి గ్రామంలో దాదాపు 40 వీధిలైట్లను ఏర్పాటు చేశారు. వీటిని ఏర్పాటు చేయడంతో గ్రామంలో వెలుగులు సంతరించుకున్నాయి. వర్షాకాలంలో వీధుల్లో సంచరిస్తుంటే పాములు, తేళ్లు,ఇతర విష కీటకాలు కనిపిస్తాయని గ్రామస్తులకు నడవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. వీధిలైట్లు ఏర్పాటు చేసిన సర్పంచ్ కు గ్రామ ప్రజలు క ృతజ్ఞతలు తెలియజేశారు.

# మిలాద్ ఉన్ నబి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్న ముస్లింలు



**గూడూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 5** ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే పర్వదినాలలో మిలాద్ ఉన్ నబి కూడా ఒకటి గూడూరు పట్టణంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబి..గంధం..ఉరుసు.. కిస్తీలు. పీఠాధిపతులు. సయ్యద్. ఏ సహాన్ బాషాషరిాే సయ్యద్.ఖాజామ్ భాష.షెర్ఫ్. మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందరరేగా మిలాద్ ఉన్ నబీ పండుగను భక్తిశ్రద్ధలతో కోటవీధి ఆసర్ ఖాన లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర గురించి మాట్లాడుతూ ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ ఇది ఇస్లాం మతంలో ఒక ముఖ్యమైన పండుగ. ప్రవక్త ముహమ్మద్ పుట్టినరోజు జ్ఞాపకార్థం దీనిని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. రబీ అల్-అవ్వల్ నెలలోని 12వ రోజున వచ్చే ఈ పండుగ ప్రవక్త బోధించిన శాంతి, దయ, కరుణ, ఐక్యత వంటి గొప్ప విలువలను గుర్తు చేస్తుంది. ఈ పండుగను కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఆత్మీయులతో పంచుకోవడానికి కొన్ని హ ృద్యమైన సందేశాలు మిలాద్-ఉన్-నబీ ! ప్రవక్త బోధనలు మీ జీవితాన్ని శాంతి, ధర్మ మార్గంలో నడిపిస్తాయి.ప్రవక్త ముహమ్మద్ జ్ఞానం మీ హ ృదయాన్ని ప్రకాశవంతం చేయాలి. ఈద్ ముబారక్! ఈ పవిత్రమైన రోజున, అల్లాహ్ దీవెనలు మీకు, మీ కుటుంబానికి పుష్కలంగా ఉండాలి.తెలిపారు మరి. సయ్యద్. ఏ సహాన్ బాషాషరిాే బాషాషరిాే ఆధ్వర్యంలో ముస్లింలకు అన్నదానం చేశారు. అనంతరం పిఠాధిపతి సయ్యద్ ఏ సహాన్ బాషాషరిాే పెట్టెలో భద్రపరిచిన మహమ్మద్ ప్రవక్త తల కేశాన్ని ప్రదర్శించారు. ,. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు..ఫర్టిలైజర్ సుభహాన్, బట్టల మహబూబ్ ఖయ్యూం. ఇబ్రహీం. జిలాని, కలీం, మసాలా హబీబ్, అన్వర్ భాష వందలానిగా వచ్చిన భక్తులకు వీరి శిష్యబ ృందం పాల్గొన్నారు .



# క్రికెట్ స్టేడియంలో క్రికెట్ పై ఆంక్షలా




**విజయవాడ పల్లె వెలుగు సెప్టెంబర్ 5** విజయవాడ నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో క్రికెట్ ఆడేందుకు అధికారులు ఆంక్షలు విధించడం ఏమిటి అని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న విమర్శించారు. శుక్రవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం మెయిన్ ఎంట్రీ గేట్ దగ్గర ప్లకార్డులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ క్రికెట్ స్టేడియంలో క్రికెట్ కాకుండా ప్రైవేట్ వ్యక్తులకు స్టేడియం అప్పచేప్పడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు. ఇప్పటికే యువత క్రీడలకు దూరమై ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న పరిస్థితి ఏర్పడిందని ఆవేదనను వ్యక్తం చేశారు. నగరంలో డ్రగ్స్, గంజాయి వాడకం విచ్చలవిడిగా పెరిగిందని దీనికి పరిష్కారం క్రీడలను ప్రోత్సాహించడం ఒక్కటే మార్గంమని అన్నారు. తక్షణమే ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం బయట పెట్టిన ఆంక్షలు బోర్డు తీసివేయాలని డిమాండ్ చేశారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంను అభివ ృద్ధి చేయాలని కోరారు. స్టేడియంలో రాళ్లు, గుంతలు ఉన్నాయని వాటిని తొలగించి గ్రౌండ్ ను చదును చేయాలని కోరారు. స్టేడియం బయట వాకింగ్ చేసేందుకు వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్టేడియంలో కొంతమంది ప్రైవేట్ కోచ్ లు ధనార్జనే ధ్యేయంగా అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రైవేట్ కోచ్ ల ఆగడాలకు సంబంధిత అధికారులు అడ్డకట్ట వేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో క్రీడలను కాపాడుకుందాం, ప్లే గ్రౌండ్ ను రక్షించుకుందాం అనే పిలుపులో యువత బాగసౌమ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు పి. క ృష?, సోమేశ్వర్రావు, క్రీడాకారులు రాజేష్, ప ృథ్వి, ఫణింద్ర, రాఘవేంద్ర, లోకేష్, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అబాగ్యులకు చిన్న పిల్లలకు పండ్లు పంపిణీ



**నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 05న** నంద్యాల భాను స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా వర్ధంతి సందర్బంగా అబాగ్యులకు చిన్న పిల్లలకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్స్, పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాత పి. యన్. ఎస్. రాయుడు కి ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న సభ్యులు చి" ప్రశాంత్, పి. యన్. ఎస్. రాయుడు, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు మానవుని మనుగడకు జీవనాధారం.



**రుద్రవరం. పల్లె వెలుగు :** మొక్కలు మానవుని మనుగడకు ఆధారంగా నిలుస్తున్నాయి. అటువంటి మొక్కలను తమ సొంత ఖర్చులతో కొనుగోలు చేసి భావితరాల కోసం నాటుతున్నారు. రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో పని చేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు దివాకర్ మరియు నాగరాజు లకు రకరకాల మొక్కలు అంటే ఎంతో ఇష్టం. ఇప్పటికే ఎన్నో అరుదైన రకాల మొక్కలను కొని నాటారు . మొక్కలను,కొన్ని అందమైన పుష్పాలతో కూడిన మొక్కలను చూస్తే వారికి ప్రాణం లేచి వస్తుంది.ఒక మనిషికి మొక్కలు, చెట్లే కదా ఆక్సిజన్ ను ఇచ్చేది. అందుకే ఈ మొక్కలంటే వారికి ఎంతో ఇష్టమని ఎప్పుడు చెబుతుంటారు.మొక్కలను నాటడం, నీరు పోయడం ద్వారా ఉత్సాహం తో కూడిన అనుభూతి పొందుతున్నారు వారు ఇద్దరు. వివరాల్లోకి వెళ్ళితే..ఆదర్శ పాఠశాల రుద్రవరం లో జూన్ మాసం లో బదిలీ నిమిత్తం ఉయ్యాలవాడ నుండి దివాకర్ , నాగరాజు ఉపాధ్యాయులు వచ్చారు. ఇద్దరికి మొక్కలు అన్న, చెట్లుఅన్న ప్రాణం. వారి పుట్టిన రోజు అయినా, విద్యార్థి పుట్టిన రోజు అయినా ఒక మొక్క నాటాలి.వారి మాటల్లో పర్యావరణ పరిరక్షణకు ఎంతో కొంత అంకితభావంతో పనిచేస్తూ,మరియు ప్రత్యేకంగా చాలా మొక్కలు నాటి శభాష్ అని పించుకుంటూ ఉన్నారు. టిజిటి తెలుగు ఉపాధ్యాయుడు దివాకర్ టిజిటీ హిందీ ఉపాధ్యాయుడు నాగరాజు విద్యార్థులతో కలిసి దాదాపు 200 మొక్కలను ఉయ్యాలవాడ, రుద్రవరం లో 50 మొక్కలూ నాటారు. మొక్కలే మానవజాతికి జీవనాధారం. ఒక మొక్క నాటడం అనేది పుడమికి ఇచ్చే గొప్ప బహుమతి. ప్రక ృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని తెలిపారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర రావు మాట్లాడుతూ, "మొక్కల పెంపకం వల్ల పచ్చదనం పెరుగుతుంది, వాతావరణ మార్పులు తగ్గుతాయి, భవిష్యత్తు తరాలకు శుభ్రమైన వాతావరణం అందుతుంది" అన్నారు.ఇద్దరు ఉపాధ్యాయులు మొక్కలు ఇస్తూ ఉంటారు.మంచి పని చేస్తున్న, ఈ ఇద్దరికీ మంచి భవిష్యత్తు ఇస్తూ, ఇంకా శోభాయానంగా ఉండి మరికొన్ని మొక్కలు నాటాలని ఆశిస్తున్నాను అన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం.



**రుద్రవరం. పల్లె వెలుగు :** మండల కేంద్రం రుద్రవరంలోని చైతన్య ఈఎం యు పి స్కూల్ లో డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ జన్మదినోత్సవం అనగా ఉపాధ్యాయ దినోత్సవం ను పాఠశాల కరస్పాండెంట్ జబ్బార్ , హెడ్మాస్టర్ మేడా ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా సర్వేపల్లి రాధాక ృష? చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ ఘన నివాళి అర్పించారు. అనంతరం కరస్పాండెంట్ జబ్బార్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాక ృష? ఉత్తమ ఉపాధ్యాయుడని తనని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఆదర్శ ఉపాధ్యాయుడుగా ఎదగాలని, అలాగే క్రమశిక్షణతో విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించి పాఠశాలకు మంచి గుర్తింపు కావాలని కొనియాడారు. హెడ్మాస్టర్ ప్రసాద్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాక ృష? భారత రాష్ట్రపతిగా దేశానికి ఎన్నో సేవలు అందించి ఉపాధ్యాయులందరికీ మార్గదర్శకుడై తన యొక్క పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడానికి ముఖ్యకారకుడు అయ్యాడని తన యొక్క జీవితం ఉపాధ్యాయ వ ృత్తికి అంకితం చేసి ఉపాధ్యాయ వ ృత్తికి ఖ్యాతి తీసుకురావడం జరిగిందని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు మంచి నడవడికతో రాధాక ృష?న్ యొక్క మార్గంలో నడుచుకుంటూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. అలాగే టీచర్స్ డే సందరరేగా ఉపాధ్యాయులు అందరూ కేక్ కట్ చేసి ఒకరికొకరు కేక్ తినిపించుకొని ఈ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులందరికీ ఆటలు నిర్వహించి తగిన బహుమతులు అందించి ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి పాఠశాల తరపున బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హుసేని, ఖైర్నుసా బేగం, శ్రీ వాణి, శ్రావణి, విజయలక్ష్మి, విజయ మాధవి, హసీనా, భాగ్యశ్రీ, మహాలక్ష్మి, అమీనా, భువనేశ్వరి, నారాయణమ్మ, బిందు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ఉద్యమ గురువు బైరెడ్డికి సన్మానం




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాయలసీమ ఉద్యమ యువ నాయకులు శుక్రవారం నాడు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయనను రాయలసీమ ఉద్యమ గురువుగా అభివరి?స్తూ, యువ నాయకులు ఆయన నివాసంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.స్థానిక సంతోష్ నగర్‌లోని బైరెడ్డి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాయలసీమ ఉద్యమ యువ నాయకులు సీమ క ృష? రాథోడ్, రవికుమార్, కురుబ సుంకాన్న మరియు బైరెడ్డి అభిమానులు కొంగనపాడు క ృషా?రెడ్డి, మైనారిటీ నాయకులు బాబ్జాన్, అబ్దుల్లా, రాజశేఖర్ రెడ్డి, బుధవారిపేట సురేష్ పాల్గొన్నారు.ఈ సందరరేగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ, రాయలసీమ గౌరవం మరియు హక్కుల సాధన కోసం చేసిన పోరాటాన్ని గుర్తుచేస్తూ, యువత తనను గురువుగా భావించి సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇది తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు.యువ నాయకులు మాట్లాడుతూ, రాయలసీమ ఉద్యమానికి బైరెడ్డి రాజశేఖరరెడ్డి మార్గదర్శి అని, ఆయన చూపించిన దారిలోనే నేటి యువత తమ హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సందరరేగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ వేడుకలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి చేత కేక్ కట్ చేయించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఉద్యమ యువ నాయకులతో పాటు బైరెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ రవీంద్ర భారతి పాఠశాల యందు ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు:



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక.** గడివేముల మండలం, నంద్యాల జిల్లా:- సర్వేపల్లి రాధాక ృష? జయంతిని పురస్కరించుకుని శ్రీ రవీంద్ర భారతి పాఠశాల యందు ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు పాఠశాల యాజమాన్యం వారు ఘనంగా నిర్వహించారు యాజమాన్యం వారు సుబ్బారాయుడు, రాఘవేంద్ర మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల క ృషి ఎంతో ఉందని కొనియాడారు. విద్యార్థులతొ కలిసి ఉపాధ్యాయులను పూలమాల శాలువాతొ సత్కరించారు తదనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ దేశం లో ఎంతో మంది ఉపాధ్యాయులు అనేక గొప్ప గొప్ప పదవులను అధిరోహించిన వారు ఉన్నారని అందులో సర్వేపల్లి రాధాక ృష? ప్రథముడు అని తెలిపారు, ఎన్నో ఒడిదుడుకులు, కష్టాలను ఓర్చుకొని చదివి, ఉపాధ్యాయ వ ృత్తిలోఉంటూ.. దేశ అతున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించి సేవ చేసిన మహావ్యక్తి అని కొనియాడారు, స్వార్థన్ని విడిచి అందరి అభివ ృద్ధి కోసం క ృషి చేసిన వ్యక్తి సర్వేపల్లి రాధాక ృష? అని అన్నారు.. నిరంతరం ఆయన బాటలో నడిచి ఆయన స్పూర్తితో విద్యార్థులకు విద్యాబోధన చేస్తాం అని పేరుకొన్నారు.. తధానంతరం విద్యార్థులు వివిధ సాంస ృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం వారు సుబ్బారాయుడు, రాఘవేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంశీక ృష? పాఠశాల ఉపాధ్యాయ బ ృందం పాల్గొన్నారు

# ఉత్తమ అవార్డుగా అందుకున్న గణిత ఉపాధ్యాయుడు నాగేందర్ కుమార్

## కలెక్టర్ చేతుల మీద ఉత్తమ అవారు



**నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 5** గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో ఉన్నత పాఠశాలలో గణితం ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న నాగేంద్ర కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నిక కర్నూలు సునయన ఆడిటోరియం లో కలెక్టర్ రంజిత్ భాష ఎంపీ బస్తిపాటి నాగరాజు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు 25 సంవత్సరాలుగా ఉపాధ్యాయ రంగంలో విద్యార్థుల విధ్యాభివ ృద్ధికి చేసిన క ృషి , బడిబయటి పిల్లలను బడిలో చేర్పించడంలోను , బాల్యవివాహాలను అరికట్టడంలో చేసిన క ృషి కి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికయ్యారు అదేవిధంగా సేవా రంగంలో 27 సంవత్సరాలుగా సేవ్ ఎర్త్ స్వచ్ఛంద సంస్థ ను స్థాపించి 50 వేలకు పైగా మొక్కలను ప్రతి సంవత్సరం తను పని చేసే పాఠశాల విద్యార్థులచే సొంత డబ్బులతో నాటించడం , స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ను స్థాపించి లక్షా యాబై వేల యూనిట్ల రక్తం అందించడం జరిగింది.తాను స్వతహాగా 66 సార్లు రక్తదానం చేయడం జరిగింది. వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల కోసం పదవ తరగతి లో 500 లకు పైగా మార్కులు వచ్చిన విద్యార్థుల ఇంటర్ చదువుల కోసం కాలేజీ ఫీజులు , పుస్తకాల ఫీజులు కట్టడం జరిగింది. తను చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నిక చేయడం పట్ల ఉపాధ్యాయుల పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు కరుణానిధి మూర్తి , జిల్లా అధ్యక్షుల , కార్యదర్శులు క ృషా?రెడ్డి , ధనుంజయ , శంకరప్ప , రాజు తదితరులు పాల్గొన్నారు

# మహమ్మద్ ప్రవక్త మార్గం శాంతి,దయా,ప్రేమ మార్గం

## గ్రామ పురవీధుల గుండా జెండాలతో వస్తున్న ముస్లిం యువకులు..



**కోసిగి. సెప్టెంబర్ - 05 (పల్లెవెలుగు):** మండల కేంద్రంలో ఉన్న ముస్లిం సోదరులు మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలను చేశారు. మసీదులలో మహమ్మద్ ప్రవక్త యొక్క గొప్పతనాన్ని మత పెద్దలు ప్రసంగించారు. మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకుని గత వారం రోజుల నుంచి జామియా, నూరానీ సున్ని , మదీనా , మస్జీద్ ఏ అక్సా , మస్జీద్ ఏ అన్వరుల్హా ఫారుఖీ మసీదులలో ప్రత్యేకంగా ప్రసంగాలతోపాటు ప్రార్థనలు చేశారు. మసీదులను విద్యుద్దీపాలతో, జెండాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మహమ్మద్ ప్రవక్త ప్రపంచ శాంతి కోరిన గొప్ప దైవదూతని, ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించాలని, శాంతి స్థాపనే లక్ష్యంగా మహమ్మద్ ప్రవక్త బోధనల తో స్ఫూర్తి పొంది, ఆయన అడుగు జాడల్లో నడిచి ఆయన ఆశయా సాధనకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలనీ, ఎదుటి వారితో గౌరవంతో మెలిగి, ప్రేమానురాగాలతో, మంచి నడవడిక లో నడిచి ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలని మత పెద్దలు ప్రసంగించారు. ప్రతి ఒక ముస్లిం సోదరుడు పవిత్ర గ్రంథం ఖురాన్ ను చదివి ఆచరించాలన్నారు.గ్రామంలో పెద్ద జెండాతో గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ, యువకులు """కరేలా లతో""" బల ప్రదర్శన చేశారు. మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందరరేగా మసీదులలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. గ్రామ సమీపాన ఉన్న గోకర్ సాబ్ జెండా వద్ద జెండాను ప్రతిష్టించారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు, ఫాతెహాలు చేశారు. గోకర్ సాబ్ జెండా వద్ద గ్రామ సర్పంచ్. కుమారి. అయ్యమ్మ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేయించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



# అంగన్వాడి సమస్యలుపరిష్కరించకపోవడం సిగ్గుచేటు




**గూడూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 5** అంగన్వాడి కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి నిర్మల అన్నారు,కోడుమూరు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ మహాసభ గూడూరులోని వాసవి కళ్యాణ మండపంలో యూనియన్ నాయకులు అనంతమ్మ,సుజాత,రత్నమ్మ, సూలమ్మల అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి,నిర్మల మాట్లాడుతూ,గత ప్రభుత్వ కాలంలో దాదాపు 42 రోజులపాటు అంగన్వాడి కార్మికులు సమ్మె చేసిన అప్పుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కనీసం హామీలు కూడా ఇవ్వలేకపోయాడన్నారు, సమ్మె సందర్భంగా ప్రస్తుత కూటమి నాయకులు అంగన్వాడీల సమ్మె శిబిరాల దగ్గరకు వచ్చి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారని, కూటమి ప్రభావం అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటుతున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కరించ లేకపోవడం సిగ్గుచేటని, సమస్యలు పరిష్కరించకపోగా అంగన్వాడీలను రకరకాల యాప్లు తెచ్చి పనిభారాన్ని పెంచిందని, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఐసిడిఎస్ కు నిధులు ఇవ్వకుండా చేతులు దులుపుకున్నదని, దేశంలోని సంపదను అంబానీ అదా నీలాంటి కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి కార్మికులు సాధించుకున్న 44 రకాల చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్ లను చేయడానికి పూనుకున్నదని,, లేబర్ కోడ్ ల రద్దు కోసం, అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ లందరూ పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు,, అనంతరం అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రేణుక, సిఐటియు గూడూరు డివిజన్ కార్యదర్శి జే,మోహన్, కోడుమూరు సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు గఫూర్మియా, జిపి ఈరన్నలు మాట్లాడుతూ.గత ప్రభుత్వం అంగన్వాడీల పట్ల అశ్రద్ధ వహించి తగిన మూల్యం చెల్లించుకుందని, ప్రస్తుత ప్రభుత్వం అంగన్వాడీలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తుందని, యాపుల పేరుతో పని భారం పెంచి అంగన్వాడి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించమంటే కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా





ఉన్నదని,అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే అంగన్వాడీలు పెద్ద ఎత్తునఉద్యమిస్తామని హెచ్చరించారు,అనంతరం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోడుమూరు ప్రాజెక్టు నూతన కమిటీ ని మహాసభలో ఎన్నుకోవడం జరిగింది,ప్రాజెక్టు అధ్యక్షురాలుగా గూడూరు బి,సుజాత, కార్యదర్శిగా కోడుమూరు సులమ్మ, ఉపాధ్యక్షురాలుగా రేణుక,వరలక్ష్మి,అరుణ, సహాయకార్యదర్శిగా మహేశ్వరి,రత్నమ్మ, అరుణ,కోశాధికారిగా ఇందుమతి,లతోపాటు 25 మందితో ప్రాజెక్టు కమిటీని మహాసభలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమంలో అంగన్వాడీ కార్మికులు సునంద, సుబ్బమ్మ,వరలక్ష్మి,మేరీ, క ృష?వేణి, భాగ్య, నాగేశ్వరమ్మ, ఎల్లమ్మ, మరియు గూడూరు,బెలగల్,కోడుమూరు. కర్నూల్ మండలాల నుండి అంగన్వాడి కార్మికులు పాల్గొన్నారు,

# అజ్ఞానం నుంచి జ్ఞానం వైపు నడిపేవాడు గురువు

## ఘనంగా రజక ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం..



విద్యార్థిని తన బోధనల ద్వారా అజ్ఞానం నుంచి జ్ఞానం వైపు నడిపేవాడు ఉపాధ్యాయుడు అని అలాంటి ఉపాధ్యాయుడికి సమాజం మొత్తం రుణపడి ఉందని వక్తలు అన్నారు. శుక్రవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రజక విద్యసేవ సమితి ఆధ్వర్యంలో స్థానిక అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్ లో గల స్కందన్ని బిజ్నెస్ పార్క్ లోగల రజక విద్యా సేవ సమితి ప్రధాన కార్యాలయం లో ప్రైవేట్ ,ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న రజక ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నగరం లోని రజక విద్యసేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సీపీ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమం లో మొదట గ మాజీ రాష్ట్ర పతి డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష? చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు సీపీ వెంకటేష్ మాట్లాడుతూ సమాజాన్ని తన బోధనల ద్వారా ఉపాధ్యాయుడు చైతన్యం తీసుకువస్తారు అని , విద్యార్థికి బాల్యదశ నుంచి మంచి చెడులు నేర్పిస్తూ ఉత్తమ పౌరుడిగా తీర్చే గురుతర బాధ్యత ఉపాధ్యాయుడు ది అన్నారు. అలాంటి గురువు లను సన్మణించుకోవడం రజక విద్యా సేవాసమితి చేసుకున్న అద ృష్టం అన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఉపాధ్యయుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని భవిష్యత్తు లో కూడా రజక విద్యసేవ సమితి ఆధ్వర్యంలో ఈ లాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.అనంతరం కర్నూలు,నంద్యాల జిల్లాల కు చెందిన తొమ్మిది మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఉత్తమ అధ్యాపకులు నరసింహులు, కర్నూలు రజక రాయలసీమ కన్వీనర్ బండారు లింగమయ్య, జిల్లా అధ్యక్షులు మాళంగిరి గణేష్.సిటి అధ్యక్షురాలు ,బాపన పల్లి రాధమ్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు సీ.రేణుకమ్మ, లు సీనియర్ జర్నలిస్టు మద్దూరు వెంకట్,న్యాయవాదులు జగదీష్,వెంకటేశ్వర్లు, ట్రెజరర్ సిద్ద నాగేష్, వీర శేఖర్, వివిధ ప్రాంతాల నుంచి రజక ఉపాధ్యాయుల పాల్గొన్నారు.




# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి సౌకర్యాలు సవ్యంగా ఉండాలి



## జిల్లా మంత్రి టి.జి భరత్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** .ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి అన్ని సౌకర్యాలు సవ్యంగా ఉండాలని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజీ ల అభివ ృద్ధి పనుల సమీక్ష సమావేశము లో పేర్కొన్నారు. శుక్రవారం సాయంకాలం మెడికల్ కాలేజీ కానారేన్స్ హాల్లో రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి. భరత్ ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ఆసుపత్రిలో వెహికల్ పార్కింగ్ ఈనెల 30 తారీఖు లోపల, ట్రాలీ ట్రాక్ ను అక్టోబర్ 15 లోపల పూర్తి చేయాలని ఏపీఎంఐడీసీ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని సిటీ స్కాన్ ను పి పి పి మెయింటెనెన్స్ కు ఇవ్వాలని ఇప్పుడున్న 135 సీసీటీవీ కెమెరాలకు అదనంగా అవసరమైన చోట పది కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఆక్సిజన్ పైప్ లైన్లను త్వరగా ఏర్పాటు చేసుకోవాలని, బయో వేస్ట్ డిస్పోజల్ ను రూల్స్ ప్రకారం చేయించాలని, అగ్నిమాపక యంత్రాలను కండిషన్లో ఉంచుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు మందులు బయట కొనమని డాక్టర్లు వ్రాయకుండా ఆదేశించాలని సూపరిండెంట్ను ఆదేశించారు. ఐరన్ స్క్రాప్ ను త్వరగా డిస్పోస్ చేసే చర్యలు, ఆస్పత్రిలో జంగల్ క్లియరెన్స్ చర్యలు వెంటనే చేయాలని జంగల్ క్లియరెన్స్ చేయటానికి జెసిబిలను గంటల ప్రకారం మాట్లాడుకుని పనులు పూర్తి చేయాలని ఏపీఎస్ఎంఐడిసి వారిని ఆదేశించారు.ఆపరేషన్ థియేటర్లో సమస్యలు, క్రిటికల్ కేర్ కు అవసరమైన విషయాలు నాకు రాతపూర్వకంగా తెలియజేసిన విజయవాడలో సంబంధిత అధికారులతో మాట్లాడి చేయిస్తానని మంత్రి టి జి భరత్ తెలియజేశారు.ఈ సందర్భంగా సూపరిండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతిరోజు దాదాపు 1000 మంది అవుట్ పేషెంట్లు రావడం పెరిగిందని, పందుల సమస్య కూడా ఉన్నదని మంత్రి ద ృష్టికి తీసుకుని వచ్చారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వర్ రెడ్డి ని ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ మరియు హాస్టల్లో ఉన్న కుక్కలకు స్టెరైజేషన్ ఆపరేషన్లు చేయించి వాటిని బయట వదిలిపెట్టాలని ఆదేశించారు. కుక్కలు, పందులు ఆసుపత్రిలోకి రాకుండా అన్ని విధాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన 80కోట్ల రూపాయల కు అవసరమైన యుటిలైజేషన్ సర్టిఫికెట్లు ఇచ్చే చర్యలు వెంటనే చేపట్టాలని ఏమైనా సమస్యలు ఉంటే తన ద ృష్టికి రావలసిందిగా క్యాన్సర్ ఆస్పత్రి సూపరిండెంట్ ప్రకాష్ ను ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ అధికారులు మరియు హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్లు కూర్చుని సమస్యలను చర్చించుకొని తన ద ృష్టికి తీసుకొని రావలసిందిగా మంత్రి ఆదేశించారు. ఈ సమావేశానికి హాజరయ్యే ముందు పుల్లారెడ్డి డెంటల్ కాలేజ్ వారు హాస్పిటల్ కు అవసరమైన 10 స్ట్రెచర్లు మంత్రి టి.జి.భరత్ చేతుల మీదుగా ( దాదాపు 80 వేల రూపాయలు విలువ కలిగినవి ) అందించారు.ఈ సమావేశానికి జి జి హెచ్ సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, కంటి ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, క్యాన్సర్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ప్రకాష్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ వెంకటరమణ, జి జి హెచ్ అడ్మినిస్ట్రేటర్ హిందూ సుబ్రహ్మణ్యం, డిపిఎం ఉమా, మలేరియా ఆఫీసర్ నూకరాజు,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భాస్కర్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ జెఫరుల్లా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ శివ బాల,హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్లు ప్రదీప్, పద్మజ, ప్రవీణ్ మొదలగువారు హాజరయ్యారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం:

## వైసిపి యువ.నేత దొర్నిపాటి ఇజాజ్





**శిరివెళ్ళ : పల్లె వెలుగు–** రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్నవారికి ప్రాణదానంతో సమానమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీసీనియర్. దొర్నిపాటి రఫీ కుమారుడు వైసిపి యువ నేత లీడర్ దొర్నిపాటి ఇజాజ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కటిక సెంటర్ సమీపంలో గల ఆటోస్టాండ్ వద్ద దోర్నిపాటి ఇజాజ్ శుక్రవారం రక్తదానం చేశారు. ఆయనతోపాటు వందలాదిమంది యువకులు మిలాన్ నబీ పండుగ సందర్భంగా రక్తదాన శిబిరంలో స్వఛ్ఛందంగా పాల్గొన్నారని ఇజాజ్ పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు రక్తం ఎంతో అవసరమవుతుందని, గర్భిణీ బాలింత మహిళలకు రక్తహీనత గల వారికి దాతల నుండి సేకరించిన రక్తాన్ని వారికి అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రతీ ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి సమయాలలో సైతం రక్తదానం చేయడం మానవతా హ ృదయంతో ఇతరుల పట్ల స్పందించడం జీవితంలో ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు .

# జిల్లా ఉత్తమ అధ్యాపక అవార్డుకు ఎంపికైన:

## గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు:





**శిరివెళ్ళ:– పల్లె వెలుగు** స్థానిక ఎర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న పి. అంజయ్య చౌదరి, సివిక్స్ లెక్చరర్ మరియు డి.బాలచింతలయ్య, ఎకనామిక్స్ లెక్చరర్లు మన జిల్లా ఉత్తమ అధ్యాపక అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఈరోజు మన న్యాయ శాఖ మరియు మైనారిటీ శాఖ మంత్రివర్యులు ఎన్ ఎం డి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ మరియు మన జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి శంకర్ నాయక్ వీరిద్దరికీ జిల్లా ఉత్తమ అధ్యాపక అవార్డు ప్రశంసా పత్రాన్ని మరియు మెమెంటోను అందించి సత్కరించడం జరిగింది . వీరు విద్యార్థులను క్రమశిక్షణగా ఉండే విధంగా సహకరిస్తూ,కళాశాలను అభివ ృద్ధి పథంలో నడిపించడానికి క ృషి చేయడం జరిగింది . వీరి సేవలను గుర్తించి జిల్లా అధికారులు ఈ అవార్డును ప్రధానం చేసినందుకు వీరికి కళాశాల ప్రిన్సిపల్ డి.శ్రీనివాసులు, లెక్చరర్లు పి.బాలచంద్రుడు, బాలరాజు, గోవింద స్వామి నాయక్, ఇతర లెక్చరర్లు, నాన్ టీచింగ్ స్టాప్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు అందరూ శుభాభినందనలు తెలియజేశారు.

# ఘనంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి.

## సర్పంచ్ మేర్వ చిన్న నరసింహారెడ్డి.



**శిరివెళ్ళ: పల్లె వెలుగు–** కామినేని పల్లె గ్రామం స్థానిక మండల పరిధిలో శుక్రవారం నాడు తమ బోధన శిక్షణ ద్వారా దేశాభివ ృద్ధికి విజ్ఞానవంతులైన పౌరులు అందిస్తున్న గురువులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ వ ృత్తికే వన్నె తెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ జయంతి సందర్భముగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు కామినేని పల్లె గ్రామ సర్పంచ్ మేర్వ చిన్న నరసింహారెడ్డి తెలియజేశారు.

# యూరియా, ఇతర ఎరువులు గురించి జిల్లా రైతాంగం ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలోని మార్క్ఫెడ్ ఎరువుల గోడౌన్ ను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులకు కావలసిన యూరియా, ఇతర ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. రైతులు వారికి దగ్గరలో గల పిఏసిఎస్ సొసైటీల నందు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అదేవిధంగా విధంగా రైతులు తమకు సమీపంలో ఉన్న సొసైటీలు మరియు రైతు సేవా సేవ కేంద్రాల నుండి పొందుటకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట ఆర్డీవో ఖతిబ్ కౌసర్ భానో, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, తహసిల్దార్ రాజరాజేశ్వరి, ఎంఏఓ సిహెచ్. రవికుమార్,వీఆర్వో భువన తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా “ఈద్ ఎ మిలాద్ ఉన్ నబి” వేడుకలు..!



**– ఈద్ ఎ మిలాద్ ఉన్ నబి పండుగ అంటే మహమ్మద్ ప్రవక్త జన్మదినం...**

**– పెద్దకడబూరు మండలంలో ఘనంగా మమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు జరిగాయి...**



**( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం సెప్టెంబర్ 05 :–** క్రీ.శ. 571 సంవత్సరంలో ఏప్రిల్ 20వ తేదీన మక్కా నగరంలో మహ్మద్ ప్రవక్త జన్మించారు. అమీనా అబ్దుల్లాహ్ అను వారు మహమ్మద్ ప్రవక్త తల్లిదండ్రులు. మహమ్మద్ ప్రవక్త జన్మించక ముందే తండ్రిని కోల్పోయారు. అలాగే 6ఏళ్ల వయసులో తన తల్లిని కూడా కోల్పోయారు. చిన్నతనంలోనే అనాధగా మిగిలిన మహమ్మద్ ప్రవక్తను తన తాత అక్కున చేర్చుకోవడం జరిగింది. మహమ్మద్ ప్రవక్తకు చిన్ననాటి నుంచే నీతి, నిజాయితీ, విశ్వసనీయత, సేవాగుణం అలవాటు చేసుకున్నారు. ఈద్ ఎ మిలాద్ ఉన్ నబి పండుగ అంటే ప్రవక్త ముహమ్మద్ జన్మదినోత్సవాన్ని గుర్తుచేసుకునే ఒక ముఖ్యమైన ఇస్లామిక్ వేడుక. ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ అనేది ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే విశిష్టమైన పర్వదినం. ఈ పండుగ ఇస్లాం మత స్థాపకుడైన ముహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని సూచిస్తుంది. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 3వ నెల అయిన రబీ–ఉల్–అవ్వల్ లో ఈ “ఈద్ ఎ మిలాద్ ఉన్ నబీ” పండుగ వస్తుంది. పేదలకు విరాళాలు ఇవ్వడం, దానం చేయడం కూడా ఈ పండుగలో ముఖ్యమైన భాగం. ముహమ్మద్ ప్రవక్త విశిష్టత ఈద్ మిలాద్–ఉన్–నబీ అంటే “ప్రవక్త పుట్టిన పండుగ” అని అర్థం వస్తుంది. ముహమ్మద్ ప్రవక్త దేవుని నుంచి వచ్చిన దూత అని ముస్లింలు నమ్ముతారు, దయ, ధర్మబద్ధమైన జీవితాలను ఎలా జీవించాలో ప్రజలకు చూపించడానికే ముహమ్మద్ను అల్లాహ్ పుట్టించాడని విశ్వసిస్తారు. ఈద్–ఎ–మిలాద్–ఉన్ నబీ అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగ... ఈ పండుగ కార్యక్రమంను శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని జామియా మసీద్ మరియు మదీనా మసీద్ కు సంబంధించిన ముస్లింలు మహమ్మద్ ప్రవక్త ను స్మరించుకుంటూ ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అనంతరం మక్కా, మదీనా చిత్రాలతో అల్లాహ్ పేరు కలిగిన జెండాలను చేతపట్టి బస్టాండ్ ఆవరణం నుండి పురవీధుల గుండా అల్లాహ్ మరియు మహమ్మద్ ప్రవక్త నినాదాలతో ముస్లిం సోదరులు ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మరియు గ్రామ ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...







పల్లె వెలుగు

శనివారం 06-09 -2025

# రాజనగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. తిరుపతిరెడ్డి కి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత.



**శిరివెళ్ళ:- పల్లె వెలుగు** మండల పరిధిలోని రాజనగ రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు గా పనిచేస్తున్న వి తిరుపతి రెడ్డి కి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపికైన సందరరేగా రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా. జిల్లా ఎడ్యుకేషన్ అధికారి శంకర్ నాయక్ లు ఈనెల 5వ తేదీన ఉదయం శుక్రవారం నాడు నంద్యాల కలెక్టర్ కార్యాల యంలో గురుపూజోత్సవ సందరరేగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సర్వేపల్లి రాధాక ృష?న్ జన్మదిన దినోత్సవ సందరరేగా ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన వి తిరుపతి రెడ్డిని జిల్లా మంత్రి న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్,జిల్లా కలెక్టర్ రాజ కుమారి గనియ, జిల్లా విద్యాశాఖ అధికారి టి జనార్దన్ రెడ్డిలు మేమెంటో , ప్రశంస పత్రాలు ఇచ్చి శాలువలతో పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందరరే గా అవార్డు పొందిన వి తిరుపతి రెడ్డిని పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ : నీలం మధు ముదిరాజ్..

**చిట్కుల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..**

**సర్వేపల్లి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన నీలం..**



**పటాన్ చెరువు సెప్టెంబర్ 05 పల్లె వెలుగు ప్రతినిధి:** ఎదుటి వారికి విద్య అందించడం ద్వారా తమ విజ్ఞానం కూడా వ ృద్ధి చెందుతుందని నమ్మి నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయుడిగా విద్యను బోధించి ఉపాధ్యాయ వ ృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాక ృష?న్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం సర్వేపల్లి రాధాక ృష? జయంతి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో సర్వేపల్లితో పాటు సావిత్రి బాయి పూలే, జ్యోతి బాపులే చిత్రపటాలకు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందరరేగా నీలం మధు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకు విద్యనే పునాది అని నమ్మి ఆచరించిన మహోన్నత వ్యక్తి రాధాక ృష? అని కొనియాడారు. ఒక ఉపాధ్యాయుడు తలుచుకుంటే విద్యార్థిని ఎంత ఎత్తుకు తీసుకెళ్ళగలరో తెలుసుకుని ఆచరించిన ఆ మహాపురుషుడు జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. నాలుగు దశాబ్దాలు ఉపాధ్యాయుడిగా విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతిని వెలిగించి తత్వ శాస్త్రవేత్తగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా భారత రాష్ట్రపతిగా సేవలందించిన ఘనత ఆయన సొంతమన్నారు. మహనీయులు సర్వేపల్లి, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందరరేగా ఉపాధ్యాయులకు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ - పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి సెప్టెంబర్ 05 పల్లె వెలుగు ప్రతినిధి:** ఉమ్మడి రేగొండ మండల మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ - రవి జన్మదినం సందరరేగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పున్నం రవి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఈమేరకు హన్మకొండలోని తన నివాస గ ృహంలో ఉన్న ఎమ్మెల్యే ను పున్నం లక్ష్మీ - రవి దంపతులు కలిసి పూల బొకే ఇచ్చి, శాలువా కప్పి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే వారికి శాలువా కప్పి, కేకు కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రవి కి రంగయ్యపల్లి గ్రామస్తులతో పాటు మరికొందరు బర్త్ డే విషెస్ తెలిపారు.

## భక్తుల సర్వ విఘ్నాలు తీర్చే దేవుడు వినాయకుడు : నీలం మధు ముదిరాజ్..

**ఖైరతాబాద్ బడా గణేశుడిని దర్శించుకున్న నీలం..**

**ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు..**

**ఘనంగా స్వాగతం పలికి సన్మానించిన ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ..**



**హైదరాబాద్ సెప్టెంబర్ 05 పల్లె వెలుగు ప్రతినిధి:** ఖైరతాబాద్ విఘ్నేశ్వరుడు భక్తుల సర్వ విఘ్నాలను తొలగించి సుఖసంతోషాలు ప్రసాదించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం ఖైరతాబాద్ లోని బడా గణేశుడిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వినాయకుడిగా ప్రసిద్ధి చెంది, భక్తుల కోరికలు తీర్చే గణపతిగా వినాయక నవరాత్రులలో లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణనాథున్ని దర్శించుకుంటారని తెలిపారు. విఘ్నాధిపతి అయిన ఆ లంబోదరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు, ఈ సందరరేగా నిర్వాహకులు నీలం మధును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్, సభ్యులు వీణ మాధురి, గంగాధర్ యాదవ్,నిశాంత్, మొగల్, సందీప్, రాజు,అజయ్, చిన్న, ఖైరతాబాద్ యూత్ సభ్యులు,ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి సెప్టెంబర్ 05 పల్లె వెలుగు ప్రతినిధి** :విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గణపతి నవరాత్రుల్లో భాగంగా భూపాలపల్లి మంజూరునగర్ లోని పాత కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ లలితా త్రిపుర సుందరి దేవీ ఆలయంలో సింగరేణి జీఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు ఇతరులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అయ్యగారు వినాయక స్వామి వారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఐక్యత, భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులను అందించాలని విఘ్నేశుడిని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.



## మహబూబ్‌పల్లి లో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**- ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్..**

**- అధైర్య పడొద్దు.. అండగా ఉంటానన్న ఎమ్మెల్యే..**

**- ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయం అందిస్తానన్న ఎమ్మెల్యే..**



**భూపాలపల్లి సెప్టెంబర్ 05 పల్లె వెలుగు ప్రతినిధి:** భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని మహబూబ్‌పల్లి లో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ తో కొమ్ము ప్రమీలకు చెందిన ఇల్లు దగ్ధమైంది. కాగా, ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పరామర్శించారు. ఇంట్లో అగ్నికి కాలిపోయిన బియ్యం, దుస్తులు, టీవీ, ఇతరత్రా సామాగ్రిని ఎమ్మెల్యే పరిశీలించారు. బాధితులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అగ్నిప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి వెంటనే తగిన సహాయం అందించేందుకు సంబంధిత శాఖల అధికారులను ఫోన్లో లైన్లో ఆదేశించారు. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



## ప్రజలు ఐకమత్యంతో,ఆనందోత్సాహాలతో శోభాయాత్రను నిర్వహించాలి:జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి సెప్టెంబర్ 05 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ శుభాయాత్రలో పాల్గొన్నారు. ఈ సందరరేగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులను ఘనంగా జరుపుకుంటూ గణనాథుడి శోభాయాత్ర గంగమ్మ వడికి చేరుతున్న సందరరేగా జిల్లా కలెక్టర్ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఐకమత్యంతో,ఆనందోత్సాహాలతో శోభాయాత్రను నిర్వహించాలని పిలుపునిచ్చారు. సంప్రదాయాలు, సాంప్రదాయ విలువలు కాపాడేలా ఇలాంటి వేడుకలు 9 రోజులు పాటు భక్తి శ్రద్ధలతో ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా నిర్వహించారని తెలిపారు. నిమజ్జనం ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కలెక్టరేట్ సి సూపరింటెండెంట్ ఎన్ శ్రీనివాస్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సమాజ హితం కోసం బాధ్యతగా కలిసి కృషి చేయండి

**శ్రీనివాసులు శెట్టి,ఉమామహేశ్వర రెడ్డి,**

**2004 నాటి విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం**



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు నగరం,కల్లూరు అర్బన్,32వ వార్డ్,స్థానిక ముజఫర్ నగర్ జిల్లా పరిష త్ హైస్కూల్ స్కూల్లో గురుపూజోత్సవం దినోత్సవం పురస్కరించుకొని శు క్రవారం 2003-2004 నాటి 7వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం విజయలక్ష్మి,చంద్రశేఖర్, ఆజాద్,మల్లేష్ రవి,మధు,స్వప్న,రాజు, కేతన్ ల అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి హెడ్ మాస్టర్ ప్రసాద్,అప్పటి ఉపాధ్యాయులు శ్రీనివాసులు శెట్టి,ఉమా మహేశ్వర్ రెడ్డి, నర్మదా,ఉషా,కిరణ్,నాగేశ్వరమ్మ, జ్యోతిలు హాజరయ్యారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ముజఫర్ నగర్ లో అప్పటి పరిస్థితులలో తాము పనిచేసిన సమయంలోని విద్యార్థులు గుర్తించి నేడు ఉపాధ్యాయ దినోత్సవం సందరరేగా సన్మానించడమే కాకుండా,వారి గెట్ టుగెదర్ కార్యక్రమానికి తమను ఆహ్వానించడం శుభ పరిణామని అన్నారు. తమకు ఈ కార్యక్రమం ద్వారా మరపురాని మధుర జ్ఞాపకాలు అందించటం సంతోషదాయకమని, ఇదేవిధంగా భవిష్యత్తులో విద్యార్థులు కలిసి మెలిసి ఐక్యంగా ఉంటూ వివిధ సమాజహిత కార్యక్రమాలు చేపట్టాలని వారు ఆశభావం వ్యక్తం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు విజయలక్ష్మి,చంద్రశేఖర్,ఆజాద్,మల్లేష్ రవి,మధు,స్వప్న,రాజు,కేతన్ లు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమానికి గురువులను ఆహ్వానించిన నేపథ్యంలో వారి అమూల్యమైన సమయం,సూచనలు పంచుకోవడం తమకు జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని చెప్పారు. వారి శిరసా వహిస్తూ భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో కార్యక్రమాలు చేపట్టేందుకు తప్పకుండ క ృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు, పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల పర్యవేక్షణలో రైతులకు యూరియా పంపిణీ.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల వద్ద యూరియాను పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ మధ్య శుక్రవారం పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. మహానంది మండలానికి 164 టన్నుల యూరియాను కేటాయించగా, బొల్లవరం రైతు సేవ కేంద్రానికి 24 టన్నులు, గాజులపల్లె, బుక్కాపురం, తదితర రైతు సేవ కేంద్రాలకు 20 టన్నులు చొప్పున కేటాయించినట్లు పేర్కొన్నారు. మిగిలిపోయిన రైతులకు శనివారం ఉదయం పంపించేస్తున్నట్లు తెలిపారు. యూరియా కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అందరికీ అందజేస్తుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అవసరానికి మించి యూరియాను రైతులు కొనుగోలు చేయవద్దన్నారు. ప్రతి రైతుకి రెండు బస్తాలు మాత్రమే యూరియా ఇవ్వడం జరుగుతుందన్నారు. తమ పొలం పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డుతో రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. దీంతో రైతు సేవ కేంద్రాల వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరారు.

## మంత్రి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయునికి పురస్కారం.



**రుద్రవరం. పల్లె వెలుగు :** ఉపాధ్యాయ దినోత్సవం సందరరేగా నంద్యాలలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎన్నికైన పి సుదర్శన్ ను జిల్లా కలెక్టర్ మంత్రి ఫరూక్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన పి సుదర్శన్ గత 24 సంవత్సరాల నుంచి వివిధ పాఠశాలల్లో పనిచేశారు. ప్రస్తుతం రుద్రవరం మండలంలోని ఆర్ నాగులవరం గ్రామంలో ఉన్న ఎంపీపీ ఎస్,పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయునిగా విద్యార్థులకు బోధనలే కాకుండా క్రమశిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్ది పాఠశాల అభివ ృద్ధికి క ృషి చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం తనదైన శైలిలో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకు వెళుతున్న పి సుదర్శన్ సేవలు గుర్తించి జిల్లా కలెక్టర్ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేశారు. ఉపాధ్యాయ దినోత్సవ సందరరేగా ఆయనను జిల్లా కలెక్టర్ మంత్రి ఫరూక్,జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డిమేమెంటో ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైనందుకు పలువురు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు ఆయనను అభినందించారు.

## నా దేశం నా గర్వం అనే నినాదంతో ముస్లింల పండుగ...

**జాతీయ జెండాను గౌరవిస్తూ పండుగ వేడుకలను జరుపుకున్న ముస్లిం సోదరులు...**

**- ఈద్ ఎ మిలాద్ ఉన్ నబి వేడుకలలో జాతీయ జెండాను ఎగురవేసిన ముస్లింలు...**

**- పెద్దకడుబూరులో ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు...**



**( పల్లె వెలుగు న్యూస్ ) పెద్దకడుబూరు మండలం సెప్టెంబర్ 05 :-** "ఈద్-ఎ-మిలాద్-ఉన్ నబీ" మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను శుక్రవారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగ... ఈ పండుగ కార్యక్రమంను శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని జామియా మసీద్ మరియు మదీనా మసీద్ కు సంబంధించిన ముస్లింలు మహమ్మద్ ప్రవక్తను స్మరించుకుంటూ ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అనంతరం మక్కా, మదీనా చిత్రాలతో అల్లాహ్ పేరు కలిగిన జెండాలను మరియు మన భారతదేశ జాతీయ జెండాను ఎగురావేశారు. అనంతరం జెండాలను చేతపట్టి బస్టాండ్ ఆవరణం నుండి పురవీధుల గుండా అల్లాహ్ పుట్టించిన మహమ్మద్ ప్రవక్త, మరియు నాదేశం నా గర్వం అనే నినాదాలతో గ్రామంలో ముస్లిం సోదరులు ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నా దేశం నా గర్వం అనే నినాదంతో ముస్లిం సోదరులు " ఈద్ ఎ మిలాద్ ఉన్ నబి" మహమ్మద్ ప్రవక్త జన్మదిన పండుగ వేడుకలను ఘనంగా జరుపుకుంన్నారు... మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలలో జాతీయ జెండాను గౌరవిస్తూ పెద్దకడబూరు మండలంలో "ఈద్ ఎ మిలాద్ ఉన్ నబి" వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి తరలిన గ్రామ పాలన అధికారులు.

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 5, పల్లె వెలుగు ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలనాధికారులకు నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి గ్రామ పాలన అధికారులు తరలి వెళ్లారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి 3 బస్సులను జిల్లా ఆదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల తహసిల్దారులు దిలీప్ కుమార్, శ్రీనివాసరావు దేశ్ పాండే లతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా గ్రామ పాలనా అధికారులకు నియామక ఉత్తర్వులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పాలనాధికారుల పోస్టింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి 124 మంది గ్రామ పాలనాధికారులు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేందుకు 3 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి బస్సులో ఒక ఉపతహసిల్దార్, ఒక పోలీస్ కానిస్టేబుల్ ఉంటారని, గ్రామ పాలన అధికారులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

### మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



కడ్తాల్ సెప్టెంబర్ 05పల్లె వెలుగు దినపత్రిక: కడ్తాల్ గ్రామానికి చెందిన ముత్యాల రాములమ్మ, నరసింహ కుమారుడు ముత్యాల రాఘవ(18) మూడు రోజుల క్రితం విపరీతమైన కడుపు నొప్పితో బాధపడుతూ అనారోగ్యానికి గురైయ్యాడు.స్థానికంగా చికిత్స పొందగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి. హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో రాఘవను పరామర్శించారు. రాఘవ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వైద్య ఖర్చుల నిమిత్తం రాఘవ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు ఎల్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని, ప్రజలకు అన్నివేళలా అందుబాటులో, ఆసరాగా ఉంటామని, పదవులు ఉన్నా,లేకున్నా నిరంతరం ప్రజల కోసం పని చేస్తామని అన్నారు. బాధిత కుటుంబం ధైర్యంగా ఉండాలని కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రాఘవను పరామర్శించిన వారిలో ప్రభు, ప్రశాంత్ తదితరులున్నారు.

## ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



అచ్చంపేట సెప్టెంబర్ 05, (పల్లె వెలుగు దినపత్రిక): ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి మరియు ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ గారికి సామాన్య ప్రజలపై %+ూ% భారాన్ని తగ్గించిన సందర్భేలో కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమం అచ్చంపేట మండలంలోని రంగాపూర్ గ్రామంలో ఉమామహేశ్వరం చౌరస్తా వద్ద నిర్వహించబడింది.బిజెపి మండల అధ్యక్షురాలు కాట్రవత్ జ్యోతి గారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్థానిక ప్రజలతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా కార్యదర్శి వరికుప్పల ఆంజనేయులు గారు మాట్లాడుతూ %--% కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడూ సామాన్య ప్రజల పక్షాన నిర?యాలు తీసుకుంటూ, ప్రజలకు ఆర్థిక భారం తగ్గించే విధంగా చర్యలు చేపడుతున్నదని పేర్కొన్నారు. ఈ నిర?యం ప్రధానంగా మధ్యతరగతి మరియు సాధారణ వర్గాలకు ఊరటనిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పోలం ఆంజనేయులు . బిజెపి మండల ఉపాధ్యక్షులు, సురాకరం కాశన్న గౌడ్, గండికోట తిరుపతయ్య, సీతారాం , రమేష్, భరత్,కాశీ ముదిరాజ్ ,గణేష్ , దాసర్ల రాజు, మల్లేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ వడికి చేరుకుంటున్న గణనాథులు



నాగర్ కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 05, ( పల్లె వెలుగుదినపత్రిక ) : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పలు వీధుల్లో ఏర్పాటు చేసిన గణనాధులను నాగనూలు చెరువుల నిమర్జనం కార్యక్రమాన్ని అధికారులు భారీ క్రేన్ లు ఏర్పాటు చేశారు మండపాల్లో ఏర్పాటు చేసిన గణనాధులను నిర్వాహకులు బారి సంఖ్యలో పాల్గొన్నారు.ఒక్కొక్కటిగా బయలుదేరి గంగమ్మ ఒడికి చేరుకుంటున్నాయి.గణనాథులను మున్సిపాలిటీ సిబ్బంది,పోలీస్,ఫైర్, విద్యుత్ శాఖ.అధికారులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి



కడ్తాల్ సెప్టెంబర్ 05, ( పల్లె వెలుగు దినపత్రిక ) : రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని స్వామి నీ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు సినిమా హీరో భరత్ చౌదరి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దర్శించుకున్నారు ఈ సందర్భంగా సినీ హీరో మాట్లాడుతూ యువ నాయకులు మహేష్ యాదవ్ ఆహ్వానం మేరకు ఈ ఊరికి రావడం జరిగింది మీ ఊరు చాలా అందంగా ఉందన్నారు ఇక్కడ వాతావరణం చాలా బ్రహ్మాండంగా ఉంది సిటీలో కంటే ఇక్కడే బాగుంది అని అన్నారు పూజ్యులు చేసే సందర్భంగా గ్రామస్తులు గ్రామ ప్రజలు యువకులు సంతోష్ అన్న ఉండాలని పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని సందర్భంగా తెలియజేశారు ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మాని అదేవిధంగా మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ వైస్ ఎంపీపీ జోగు వీరయ్య నరేష్ గౌడ్ వెంకీ నవీన్ రెడ్డి అర్జున్ బన్నీ గౌడు వంశీ చిన్న ఉదయ్ భక్తులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## విశ్వవైభోగ ఆకర్షితుడు బాలాపూర్ గణేశుడు

### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



పల్లెవెలుగు దినపత్రిక:ల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన బాలాపూర్ గణపతి మహోత్సవాలను కల్వకుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గుర్క జైపాల్ యాదవ్ సందర్శించ్చారు. బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ జైపాల్ యాదవ్ కు ఘన స్వాగతం పలికారు.ఈ మేరకు జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నరసింహా రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, గణపతి వినాయక చవితి ఉత్సవాల్లో గణపతిని దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలదాయకమని, రాష్ట్రానికి శాంతి, సమృద్ధి చేకూరాలని ఆ గణపతిని ప్రార్థించినట్లు తెలిపారు. బాలాపూర్ గణపతికి మరియు బాలాపూర్ లడ్డుకు ప్రపంచవ్యాప్తంగా విశేషమైన ప్రాముఖ్యత ఉందని అన్నారు. ఈ సంవత్సరం ఏర్పాటు చేసిన బాలాపూర్ గణేష్ స్వర?గిరి నమూనా మండపము ఎంతో అదుతేంగా ఏర్పాటు చేశారని నిర్వాహకులను అభినందించారు. బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి సభ్యులు లక్ష్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీరామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి జైపాల్ యాదవ్ ను మరియు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డిలను శాలువాలతో సత్కరించి బాలాపూర్ లడ్డు ప్రసాదములు అందజేశారు.

## ఇందిరమ్మ ఇండ్లు పేదవారికి ఎందుకు ఇవ్వడం లేదు.మండల ప్రజలు

### ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు,నాయకులు

### కొంతమందికి ముగ్గు పోసి ప్రొసీడింగ్ లు ఇచ్చారు.

### మరికొంతమంది ఇప్పటివరకు ప్రొసీడింగ్ లు లేవు???

### ముడుపులు కొట్టు ఇందిరమ్మ ఇల్లు పట్టు..?

### మిడ్జిల్ ఎంపీడీవో గీతాంజలి పై చర్యలు తీసుకోవాలి.మండల ప్రజలు



జడ్చర్ల సెప్టెంబర్ 05,పల్లెవెలుగు దినపత్రిక: మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలం లోనీ మండల మొత్తం ఇందిరమ్మ ఇండ్లు మొదటి జాబితా వెలువడింది. మండలంలో ఇప్పటివరకు కొంతమందికే ముగ్గులు వేయడం జరిగింది. ప్రొసీడింగ్ లు ఇవ్వడం జరిగింది. మండల మొత్తం మీద వచ్చిన మొదటి విడత వారికి ఇప్పటివరకు ఎందుకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ఇవ్వలేదు??? ఇందులో కొంతమందికి ఇచ్చి, కొంతమందికి ముగ్గులు వేయడం జరిగింది.మిగతా వారి పరిస్థితి ఏంటో తెలియని స్థితి,వీరికి అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముగ్గు పోయడం కాదు కదా కనీసం మొఖం కూడా చూపించడం లేదు.ఇందిరమ్మ ఇల్లు కావాలా.. వద్దా..!? ఏంటి మీ సోది... అసలే ఇది ఫైనల్ లిస్టు... కమిటీ మేమే జిల్లా అధికారికి మా మాటే శాసనం...?.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రధాన పార్టీకి చెందిన కొందరు నాయకుల వ్యవహార శైలి అదోలా వ్యవహరించడం సరికాదని.. పేద, బడుగు, బలహీన వర్గాలను గుర్తించి ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని అధికారులు కొంతమేర లిస్టు రెడీ చేస్తే దానికి విరుద్ధంగా మండలంలో నాయకులమని చెప్పుకునే కొందరు ఇదే అదునుగా భావించి పార్టీ కార్యకర్తలు మొదలుకొని ఎగువ మధ్యతరగతి ఉన్నత స్థాయిలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళను కట్టబెడతామని ముడుపులు తీసుకుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం.?కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు అన్ని విధాలా న్యాయం జరుగుతుందని ఆరు గ్యారెంటీలు కచ్చితంగా అమలు అవుతాయని భావిస్తూ ఎదురుచూస్తున్న సామాన్య, పేద ప్రజల ఆశలపై నీళ్లు చల్లుతున్న కొందరు అదే పార్టీకి చెందిన కొందరు నాయకులు.నీకు కొన్ని ఇల్లులు నాకు కొన్ని ఇల్లులు అతనికి కొన్ని ఇంకొకరికి కొన్ని అని వాటాలేసుకుంటూ పంచుకుంటున్న కొందరు నాయకులు అని వాపోతున్న ఇల్లు రాణి బాధితులు. ఇందిరమ్మ ఇళ్ళ పేరుతో దందా మొదలు పెట్టిన ఓ పార్టీకి చెందిన మండల నాయకులు అని విశ్వసనీయ సమాచారం...ఇష్టం వచ్చినట్టు లిస్టులో పేర్లు మార్చి తమకు ఎవరు ముడుపులు చెల్లిస్తే వారికే ప్రాధాన్యత ఇస్తున్నట్టు వినికిడి.?జిల్లా అధికారులు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో జోక్యం చేసుకొని నిరుపేదలకు మాత్రమే ముందు ఇల్లు వచ్చేలా చేయాలని మొత్తం మిడ్జిల్ మండలానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజాపాలన అంటే ఇదేనా?? నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## గాయపడిన యువకుడికి ముదిరాజ్ బంధువుల ఆర్థిక సహాయం

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 05, ( పల్లె వెలుగు దినపత్రిక ) : రోడ్డు ప్రమాదంలో గాయపడిన నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన బండి వరలక్ష్మి, బండి బాలరాజుల కుమారుడు బండి శ్రావణ్ కు నాగర్ కర్నూల్ జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం తరపున సేకరించిన విరాళాలు %=o%:- 55000/- వేల రూపాయలను శుక్రవారం అందజేశారు. గత పది రోజుల క్రితం నాగర్ కర్నూల్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రావణ్ తలకు బలమైన గాయాలై హైదరాబాదులో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని వాట్సప్ గ్రూపుల ద్వారా తెలుసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా ముదిరాజ్ బంధువులు అందించిన 55,000/- నగదును జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మేకల నాగరాజు సమక్షంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ బంధువులు మేకల రమేష్, జింకలు గణేష్, జె. శ్రీనివాసులు, మాండ్ల ప్రవీణ్ కుమార్, శ్రీరాములు, చింతకాయల ఆనంద్, తిరుపతయ్య, సునిగిరి సురేష్, రంగ గణేష్, తోషకాని ప్రదీప్, బండి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## యూరియా లేక తల్లడిల్లుతున్న తెలంగాణ రైతులు.. పట్టించుకోని బండి సంజయ్, కిషన్ రెడ్డి



వెల్దండ సెప్టెంబర్ 5 పల్లె వెలుగు దినపత్రిక: నాగర్ కర్నూల్ వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి . విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రాలకు సరిపడా యూరియా సరఫరా చేయలేని బిజెపి సర్కార్ తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చేలా మాట్లాడడం సరికాదన్నారు. రైతుల యూరియా కష్టాలు తీర్చాల్సిన బాధ్యత మరిచిపోయి రాష్ట్ర ప్రభుత్వాన్ని అభాసులపాలు చేస్తుందన్నారు. యూరియా సరఫరాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు ఎంతో కృషి చేస్తున్నారు. పది రోజులలో తెలంగాణ రైతులకు కావాల్సిన యూరియా అంతే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో ఇద్దరూ కేంద్ర మంత్రులు ఉన్న రైతాంగాన్ని పట్టించుకోకపోవడం చాలా దారుణం అన్నారు. రాష్ట్రానికి సరఫరా చేయాల్సిన యూరియా 9.8 మెట్రిక్ టన్నుల లక్షలు కాగా ... కేవలం 5.72 మెట్రిక్ లక్షల టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేశారు. రాష్ట్రాలకు సరిపడా యూరియా సరఫరా చేయలేని అసమర్థ బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్పై నిందలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయ, మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ. ఉమా సంజీవ్ కుమార్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట. వెంకటయ్య గౌడ్, తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, ఎర్ర .శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో గణప సముద్రం వద్ద ఫ్లోట్ ఏర్పాటు



భూపాలపల్లి సెప్టెంబర్ 05 పల్లె వెలుగు: గణప సముద్రం సరసు వద్ద గణపతుల నిమజ్జనోత్సవానికి ఇరిగేషన్ శాఖ భూపాలపల్లి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ప్రత్యేక చొరవతో రూ 35 వేలతో ఫ్లోట్ వెదురు బొంగులు ఇనుప డ్రమ్ములతో మొదటిసారి ఏర్పాటు చేశారు. చెరువు లోతు తక్కువగా ఉండడంతో విగ్రహాలను లోపలికి తీసుకెళ్లడం కష్టంగా మారడంతో వరంగల్ నుండి ప్రత్యేకంగా ఫ్లోట్ ను తయారు చేసే సిబ్బందిని రప్పించి సరస్సు వద్ద ప్రత్యేకంగా తయారు చేయించారు. ఐబి డిఈఈ వరుణ్, ఏఈ శ్రీనివాసుల ఆధ్వర్యంలో సిబ్బంది ఫ్లోట్ న్ తయారు చేయించారు. దీంతో భారీ విగ్రహాలు కూడా క్రేన్ సాయంతో ఫ్లోట్ పై పెట్టి సరస్సు లోపల నిమజ్జనం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర నిరసన...

**కేసిఆర్ పై సీబిఐ కేసు ఎత్తివేయాలని ర్యాలీ నిర్వహించిన బిఆర్ఎస్ నేతలు...**

**మొగుళ్ళపల్లి సెంటర్లో ధర్నా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర...**



భూపాలపల్లి సెప్టెంబర్ 05 పల్లె వెలుగు ప్రతినిధి: కేసీఆర్ పై పెట్టిన సీబిఐ విచారణ ఎత్తివేయాలని, రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతులకు యూరియా కొరత లేకుండా అందించాలని డిమాండ్ చేస్తూ మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బల్గురి తిరుపతి రావు ఆధ్వర్యంలో మొగుళ్ళపల్లి పిఏసిఎస్ సొసైటీ నుండి చౌరస్తా వరకు నిర్వహించిన నిరసన ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.అనంతరం మొగుళ్ళపల్లి చౌరస్తాలో రోడ్డు పై భైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొగుళ్ళపల్లి మండల బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## ఏకలవ్య గురుకుల స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



వెల్దండ సెప్టెంబర్ 5 పల్లె వెలుగు దినపత్రిక: నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష?న్ గారి జయంతి సందర్భేగా వారి చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కోడం. భాస్కర్, వైస్ ప్రిన్సిపాల్ రీనా పాంచల్, ఉపాధ్యాయులు అనిల్, రాహుల్, రిపూ జాస్, ప్రక్కర్ జైన్, రాంప్రసాద్, చంద్రబాబు, ఇలియాస్, సుధీర్, రవి ప్రసాద్, కవిత, అనూష, మల్లిక, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబీ వేడుకలు..



ఆత్మకూరు, సెప్టెంబర్ 5 పల్లె వెలుగు ఆత్మకూరు నయిపేట్ మస్జిద్ ఆవరణలో శుక్రవారం మౌలానా రహమతుల్లా ఆధ్వర్యంలో ధార్మిక బోధనలు నిర్వహించారు. ఈ సందరరేలో ఆయన మహా ప్రవక్త మహమ్మద్ జీవిత బోధనలు, ఆయన చూపిన సన్మార్గం, సమానత్వం, మానవత్వంపై నిలిపిన విలువలను వివరించారు.

**మౌలానా తన ప్రసంగంలో ధన్యవాదాలు:** ప్రవక్త మొహమ్మద్ అనాగరికత, హింస, అసమానత్వం నిండిన కాలంలో మానవాళికి మార్గదర్శకుడిగా అవతరించారని తెలిపారు.

మక్కా సమీపంలోని జబల్-ఎ-నూర్ పర్వతంపై ఆయనకు అవతరించిన తొలి "వహీ" (ఖురాన్ వచనాలు) ద్వారా సన్మార్గం బోధించబడిందని వివరించారు.మానవులందరూ సమానులనిబీ తెల్లవాడు నల్లవాడిపై గాని, ధనికుడు పేదవాడిపై గాని ఎటువంటి అధికారం లేదని ప్రవక్త బోధించారని చెప్పారు. నిజమైన గౌరవం అల్లాహ్ మార్గంలో, ఖురాన్ వాక్యాలు మరియు ప్రవక్త హదీసుల ప్రకారం జీవించే వారికే లభిస్తుందని స్పష్టం చేశారు. అలాగే ఆయన "ప్రపంచమంతమయ్యే వరకు మానవత్వానికి మార్గదర్శకుడైన ప్రవక్త మొహమ్మద్ జీవన బోధనలు అందరికీ ఆదర్శం కావాలి. స ృష్టికర్త మనందరినీ ఆయన అడుగుజాడల్లో నడిపించే సౌభాగ్యం ప్రసాదించుగాక" అని ప్రార్థించారు.

# ఖైరతాబాద్ గణపతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

గణేశ్ నిమజ్జనానికి ఒకరోజు ముందు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని ప్రసిద్ధ ఖైరతాబాద్ బడా గణేశ్ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఖైరతాబాద్ గణపతి ఉత్సవాలు 71 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం గొప్ప విషయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఉత్సవ కమిటీని ఆయన అభినందించారు. తమ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్‌ను అందిస్తోందని, దేశంలో ఏ రాష్ట్రంలోనూ, ఏ నగరంలోనూ ఇలాంటి సౌకర్యం కల్పించలేదని ఆయన పేర్కొన్నారు. భక్తులు ఎలాంటి ఆటంకాలు లేకుండా భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర?యం తీసుకున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ నగరం అన్ని మతాలను గౌరవిస్తూ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని ఆయన కొనియాడారు. శనివారం జరగనున్న నిమజ్జన కార్యక్రమాన్ని కూడా భక్తిశ్రద్ధలతో, జాగ్రత్తగా పూర్తిచేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ట్యాంక్ బండ్ సహా ఇతర ప్రాంతాల్లో నిమజ్జనం కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని ఆయన వెల్లడించారు.

## రాష్ట్రంలో నిరంతరాయంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు.

# అర్హులు అందరికి స్మార్డు రైసు కార్డ్స్ పంపిణీ. రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...



నూజివీడుచీఫ్ బ్యూరో,సెప్టెంబరు, 5: పల్లె వెలుగుముసునూరు మండలం చిల్లబోయినపల్లి,నూజివీడు పలు కార్యక్రమంలో పాల్గొని స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు.చిన్నబోయనపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్, స్వర్గీయ ఎన్.టి.రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి రాష్ట్ర గ ృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అంజలి ఘటించారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి స్మార్డు రైసు కార్డ్స్ పంపిణీ చేశారు. ఇంటి సమస్యలు, గ్రామాల అభివ ృద్ధి , ఇంటి నిర్మాణాలు, కుటుంబ యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులు అందరికీ క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్టు రైసుకార్డులు పంపిణీని చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ పంపిణీని మరింత పారదర్శకంగా, జవాబు దారీతనంతో నిర్వహించే లక్ష్యంగా పాత కార్డులు స్థానంలో క్యూఆర్ కోడ్ కలిగిన కొత్త రైసు కార్డులను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. రాష్ట్రంలో కార్డు దారులందరికీ స్మార్టు రైసు కార్డులను ఇంటింటికి వెళ్లి అందజేయడానికి నాలుగు దశల్లో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. స్మార్టు రేషను కార్డులు పంపిణీ ద్వారా ఏ సమయంలోనైనా, ఎక్కడ నుండైనా రేషను పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు.వ ృద్ధులకు, దివ్యాంగులకు, శివారు గ్రామాలకు ఇంటి వద్దకే రేషను పంపిణీకి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రేషన్ డీలర్లకు మంచి గౌరవం కల్పించామని, వారు కూడా లబ్ధిదారులకు చక్కగా రేషను సక్రమంగా అందించాలని మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు డి.ప్రశాంతి, యంపిడివో బి.వి. సత్యనారాయణ,వివిధ శాఖల అధికారులు,కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు నియోజకవర్గం నందు "స్త్రీ శక్తి" విజేత సభ







ప్రొద్దుటూరు సెప్టెంబర్ 5 పల్లె వెలుగుఅభ్యాస్ జూనియర్ కళాశాల నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో "స్త్రీ శక్తి" విజేత సభలి ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ "స్త్రీ శక్తి" పథకం ప్రారంభించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని చేపట్టడం జరిగిందన్నారు.ఈ పథకం ద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా బస్సులో ఉచితంగా ప్రయాణించవచ్చుని తెలియజేశారు.దీపం పథకం ద్వారా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు.తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి వారి తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం జరిగిందని,అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని,ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా ఒకేసారి 4000 పెన్షన్ అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని,అన్న క్యాంటీన్ పథకం ద్వారా పేదవారికి కేవలం 5 రూపాయలకే భోజనం పెడుతున్నామని,కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని మహిళలంతా కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు గాజుల శివజ్యోతి ,మోపూరి రేవతి ,జంబాపురం వెంకటలక్ష్మి ,మోతుకూరు జయలక్ష్మి ,అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు బోగా శివ కళ్యాణి ,మాజీ కౌన్సిలర్ నూర్జహాన్ ,మహిళా నాయకురాలు లక్ష్మీ,అంజనమ్మ,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి ,తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ,తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవీ సుధాకర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ వి ఎస్. ముక్తియార్ ,ప్రొద్దుటూరు పరిశీలకులు ఏ వి ఆర్ ప్రసాద్ ,వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు ,మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర్ రెడ్డి ,కే.సి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి ,టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి,నాయకులు వద్ది బాలుడు,చల్లా రాజగోపాల్ యాదవ్,ఘంటసాల వెంకటేశ్వర్లు,బచ్చల ప్రతాప్,గంజికుంట ఆంజనేయులు, కూతురు వెంకట్రాంరెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,మహిళలు,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నందీశ్వరస్వామివారికి విశేషపూజలు



శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం సెప్టెంబర్ 05.( పల్లె వెలుగు త్రయోదశి సందరరేగా నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతోంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది.కాగా ఈ రోజు మొత్తం 25 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు.ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా కరా?టక, మహారాష్ట్రల నుండి కూడా. భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రక ృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమ ృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతోంది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామ ృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువరో?దకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వ ృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.

# ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరించండి





అమరాపురం పల్లె వెలుగు న్యూస్ సెప్టెంబర్ 05: ఉమ్మడి అనంత జిల్లాలో నిరుపేదలకు సేవలు అందిస్తున్న ఆర్డిటి సేవలకు ఆటంకం లేకుండా కేంద్రప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ ను మంజూరు చేసి సంస్థ సేవలను కొనసాగించాలని అమరాపురం మండల పరిధిలోని హాలుకురు గ్రామపంచాయతీ అభిమానులు ర్యాలీ చేపట్టారు. కేంద్రప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఎ ను మంజూరు చేయాలని హాలుకురు పంచాయతీ సర్పంచ్ హనుమక్క సపోర్ట్ తీర్మానాలు చేశారు. ఈ తీర్మానాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా గారికి ఢిల్లీకి పంపడం జరిగింది. సర్పంచ్ హనుమక్క ,కరియప్ప మాట్లాడుతూ ప్రభుత్వాలు కూడా అందించని విదంగా సంస్థ నిరుపేదలకు సేవలు అందిస్తుందన్నారు. అలాంటి సంస్థ పై కేంద్రం ఆంక్షలు విధించడం సరికాదన్నారు ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం స్పందించి ఎఫ్ సి ఆర్ ఏ ను మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమం మండల్ నెట్వర్క్ లీడర్ కరియప్ప ఆర్డిటి అభిమాన సంఘం మరియు బహుజన చైతన్య వేదిక తాలూకా ఉపాధ్యక్షుడు టి. శంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మండలనాయకులు బహుజన చైతన్య వేదిక రాయలసీమ కో ఆర్డినేటర్ నారాయణప్ప,మండల అధ్యక్షుడు వీరాపురం సురేష్,గౌరవ అధ్యక్షుడు జే కే నరసింహమూర్తి, తిప్పయ్య, ప్రసాద్, శివలింగప, నిద్రగట్ట మంజునాథ్ రత్నమ్మ, రమాదేవి, కరియమ్మ, ఆశమ్మ, కమలమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు సన్ రైజర్స్ హై స్కూల్లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 05 ( పల్లె వెలుగు ములుగు జిల్లా సన్ రైజర్స్ హై స్కూల్లో నందు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. పాఠశాలలోని ఉపాధ్యాయ బ ృందమును పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పెట్టం రాజుగారు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజుగారు మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. టీచర్ దేశానికి నావిగేటర్, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు . ఒక మంచి టీచర్ ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న నిధిని కనుగొంటారు. మనమందరం టీచర్ల చేత తీర్చిదిద్దిన వారమే అని వారిని ఎల్లప్పుడూ గౌరవిద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ బల్గూరి జనార్ధన్ , ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# టీచర్స్ డే సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించిన ఎన్ఎండి ఫయాజ్



నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 05. పల్లె వెలుగు :నంద్యాల .... పుసులూరు గ్రామం లో టీచర్స్ డే సందరరేగా టీడీపీ సీనియర్ నాయకులు పాలూరు రామ గోపాల్ రెడ్డి (మాజీ సర్పంచ్) వారి కుమారులు పి రవీంద్ర రెడ్డి లాయర్ ప్రసాద్ రెడ్డి, అండ్ పాలూరు బ్రదర్స్ ఆధ్వర్యంలో స్కూల్ లో ఉన్నటువంటి టీచర్స్ అందరినీ ఘనంగా సన్మానం చేయడం జరిగింది, ఈ సన్మాన కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ విచ్చేశారు .ఈ కార్యక్రమంలో ఎమ్,ఈ,ఓ మరియు విద్యార్థులు, స్కూల్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, గ్రామ పెద్దలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నిర్వహించారు



# పశ్చిమగోదావరిజిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల సేవలు

**రాష్ట్రవ్యాప్తంగా ఐవీఆర్ఎస్ ద్వారా సమీకరించిన ప్రజాభిప్రాయ ఫలితాలను వెల్లడించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి...**

**పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపేలా క ృషి చేసిన జిల్లా కలెక్టర్ ను అభినందించిన సి.ఎస్..**

**సంవత్సర కాలంగా వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై జిల్లా కలెక్టర్ ప్రతినెల ఒక రోజు అంతా పూర్తి స్థాయి సమీక్షలి**

**తరచూ క్షేత్రస్థాయిలో పి.హెచ్.సి లను ఆకస్మిక తనిఖీ చేసి వైద్యులలో జవాబుదారితనాన్ని పెంపొందించిన జిల్లా కలెక్టర్..**

**ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యం పట్ల ప్రజలలో పూర్తి విశ్వాసం కలిగేలా సతాలీతాలనిచ్చిన క్షేత్రస్థాయి ఆకస్మిత తనిఖీలు, తరచూ సమీక్షలు..**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



బీమవరం చీఫ్ బ్యూరో సెప్టెంబర్ 5 పల్లె వెలుగు పశ్చిమగోదావరి జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను పేదలకు చేరువ చేయడంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సఫలీకృతం అయ్యారని తెలియజేయడానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రకటించిన ఐ వి ఆర్ యస్ ఫలితాలే నిదర్శనం. ఏ సమావేశానికి వెళ్ళినా వారి నోట తొలిపలుకు పేదవారు అనారోగ్య కారణాలతో ఆర్థికంగా చితికి పోతున్నారని. మన ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తే పేదవారు మరింత పేదవారు కాకుండా ఉంటారని ఎన్నో సార్లు సమావేశాల్లో వెల్లడించారు. వారు జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి వైద్య ఆరోగ్యశాఖలో వైద్యులు, సిబ్బంది పనితీరును గాడిన పెట్టేందుకు ఎన్నో సమీక్షలు, దండనలు, క్షేత్రస్థాయి ఆకస్మిక తనిఖీలు పేద ప్రజలకు లాభం చేకూర్చడంతోపాటు, వైద్య ఆరోగ్య శాఖకు ప్రతిష్టను పెంచాయి అనడంలో సందేహం లేదు. తణుకు జిల్లా ఆస్పత్రి మౌలిక వసతుల అభివ ృద్ధి తో పాటు, సొంత బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కూడా విశేష క ృషి చేశారు. అలాగే భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల బ్యాంకు ఏర్పాటుకు చర్యలు తీసుకొని తల్లిపాలు లేని తల్లుల పిల్లలకు తల్లిపాలను అందుబాటులో తీసుకొచ్చారు. జిల్లాలోని తలసేమియా రోగులకు, పేద వర్గాలకు నిరంతరాయంగా రక్తం అందుబాటులో ఉండేలా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు తోడ్పాటునివ్వడం జరిగింది. జిల్లాలో డయాలసిస్ రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారదిశగా ఉండి శాసనసభ్యులు ఆధ్వర్యంలో ఆకువీడు ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ రోగులకు డయాలసిస్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఏదైనా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులనుండి డబ్బును ఆశిస్తే కఠిన చర్యలు తప్పవని, ఇటీవల నరసాపురం మార్చురీ సిబ్బందిని సస్పెండ్ చేసి గట్టి హెచ్చరిక పంపారు. పేదలకు వైద్య సహాయం అందించే సందరరేలో అనుకోని ఖర్చులను పేదలపై భారం మోపకుండా ఆసుపత్రి అభివ ృద్ధి నిధుల నుండి ఖర్చు చేయాలని కచ్చితంగా సూచించారు. జిల్లా ప్రజలు ఆరోగ్యంగా ఉంటే అభివ ృద్ధి తానంతట అదే సాధించవచ్చు అనే సిద్ధాంతంతో జిల్లాలో పదవీ బాధ్యతలు చేపట్టిన తొలినాటి నుండే ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందేలా నిరంతరాయంగా కృషి చేస్తూ అడుగులు వేస్తున్నారు.

# మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్ ,ఎన్ఎండి ఫయాజ్





నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 05. పల్లె వెలుగునంద్యాల ... అంతిమ దైవ ప్రవక్త మహమ్మద్ సోల్లెలాహు అలైహి వసల్లం రహ జన్మదినం పురస్కరించుకొని నంద్యాలలో అంగరంగ వైభవంగా మీలాదున్ నబి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలుగు దేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ హాజరై యువకులతో కలిసి భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం రక్త దాన శిబిరం, అన్నదాన శిబిరాన్ని ప్రారంభించి అన్నదాన వితరణ చేయడం జరిగింది.

# రెవెన్యూ వ్యవస్థపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు





**హైదరాబాద్ న్యూస్, సెప్టెంబర్ 05( పల్లె వెలుగు)** తెలంగాణా రెవెన్యూ వ్యవస్థపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేశారని సీఎం అన్నారు. హైదరాబాద్ హైటెక్స్?లో శుక్రవారం నిర్వహించిన 'కొలువుల పండుగ' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందఠరేగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆరెస్ పాలనలో ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నా వారి సమస్య పరిష్కరించలేదన్నారు. రెవెన్యూ శాఖ సిబ్బందిని ఒక దొంగలుగా, దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేశారన్నారు. తెలంగాణ చరిత్రలో పోరాటాలన్నీ భూమి కోసం జరిగినవేనని, కొమురంభీం, చాకలి అయిలమ్మ, రావి నారాయణరెడ్డి లాంటి వాళ్లు భూమి కోసమే పోరాడారని, భూమి కోసం పోరాటాలే కాదు భూదాన్ ఉద్యమానికి పునాదులు పడింది కూడా తెలంగాణ ప్రాంతంలోనేనని సీఎం పేర్కొన్నారు. వెదిరె రామచంద్రారెడ్డి వేలాది ఎకరాలు పేదలకు పంచి భూదానోద్యమం చేశారని, ఆనాడు పీవీ నర్సింహారావు అగ్రికల్చర్ సీలింగ్ యాక్ట్ తీసుకొచ్చి అసైన్డ్ భూములను పేదలకు పంచారని, భూమిని చెరబట్టిన వారిని తెలంగాణ ప్రజలు దిగంతాలకు తరిమారని అన్నారు. గత ప్రభుత్వంలో ధరణి భూతాన్ని తెచ్చి భూములను కొల్లగొట్టాలని చూశారని, తమ దోపిడీకి వీఆర్వో, వీఆర్ఏ లు అడ్డుగా ఉన్నారని భావించి వారిని దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేశారని సీఎం అన్నారు. మిమ్మల్ని దోపిడీదారులుగా చిత్రీకరించారని రెవెన్యూ అధికారులను, సిబ్బందిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ధరణి తెచ్చిన సమస్యలతో విసిగిపోయిన ఓ రైతు ఇబ్రహీంపట్నంలో అధికారిపై పెట్రోల్ పోసి నిప్పంటించారని గుర్తు చేశారు. సిరిసిల్లలో అధికారులపై తాళి బొట్టు విసిరిన పరిస్థితి ఏర్పడిందని, ఇది అధికారుల వల్ల జరగలేదని, ఇది నాటి పాలకులు సృష్టించిన వైరస్ గా సీఎం అభివరి?ంచారు. ధరణిని బంగాళాఖాతంలో విసిరేస్తామని ఆనాడు చెప్పామని, ఇచ్చిన మాట ప్రకారం ధరణి మహమ్మారిని వదిలించి భూ భారతి చట్టం తీసుకొచ్చామని రేవంత్ చెప్పారు. ధరణితో పట్టుకున్న దరిద్రాన్ని భూభారతితో పరిష్కరించే ప్రయత్నం చేశామని చెప్పారు. ప్రభుత్వానికి పేద ప్రజలకు మీరు వారధులుగా నిలవాలని జీపీవోలకు పిలుపునిచ్చారు. పేద ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మిమ్మల్ని తిరిగి నియమించామని, ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇల్లు తగలబెట్టుకుంటామా? ఎవరో కొందరు తప్పులు చేశారని మొత్తం వ్యవస్థనే రద్దు చేస్తారా? అని ప్రశ్నించారు. వాళ్లు చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని, లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయిందని, మరి వాళ్ళనేం చేయాలని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. తెలంగాణ సాధనలో, ప్రజా ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వాములైన మీరు ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా పనిచేయాలని కోరారు. భూ భారతి చట్టాలను అమలు చేయడమే కాదు.. సాదా బైనామాల సమస్య పరిష్కరించాలని, ఇది మీ ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్య అని, గత పాలకులు మిమ్మల్ని తెలంగాణా సమాజంలో దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేశారని, మీ మీద పడ్డ మచ్చను చెరుపుకునే అవకాశం మీకు వచ్చిందని సీఎం అన్నారు. ఆ ముద్రను చెరిపేసి.. ఆనాటి పాలకుల తప్పుడు విధానాలను ప్రజలకు వివరించాలని, మీపై చేసిన ఆరోపణలు తప్పని నిరూపించుకునేలా పనిచేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని జీపీవోలకు సీఎం హితవు చెప్పారు.

# శ్రీ గణేష్ మండపాల వద్ద ఘనంగా మహాఅన్న ప్రసాద కార్యక్రమాలు.

## స్వామివారి నిమజ్జనాలు. తరలివచ్చిన భక్త జన సందోహం.



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 5 ( పల్లె వెలుగు** శ్రీ గణపతి నవరాత్రుల మహోత్సవాలు గురువారం ముగియటంతో, శుక్రవారం నాడు కూడా కొన్ని మండపాల వద్ద, స్వామివారు ప్రత్యేక పూజలు అందుకున్నారు. శుక్రవారం కావడంతో నిమజ్జనం చేయకూడదని, వేద పండితుల సూచనల ప్రకారం శుక్రవారం కూడా ఆయా మండపాల వద్ద పూజలు నిర్వహించి, భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వెంకటాపురం మండల కేంద్రంలోని జక్కుల వారి వీధి, మరియు మెయిన్ రోడ్, శివాలయం రోడ్ చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో వారి వారి మండపాల వద్ద మహా అన్నప్రసాద కార్యక్రమాలు ను ఉత్సవ కమిటీ నిర్వహించారు. వెంకటాపురం శివారు బెస్త గూడెం లో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవాలయం లో, శుక్రవారం సాయంత్రం స్వామి వారి విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించి, ఆలయ కమిటీ, భక్తమండలి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. ఇంకా అనేక గ్రామాల్లో కూడా నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి. వెంకటాపురం మండల కేంద్రంలోని శివాలయం రోడ్ లో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నప్రసాద కార్యక్రమానికి, వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, ఎస్సై కే. తిరుపతిరావు, వెంకటాపురం పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని, మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. . భక్తులు తండోపతండాలుగా,ఆయా మహా అన్నప్రసాద మండపాలు వద్దకు చేరుకొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# వైసీపీ కార్యాలయం ముందు టు-లెట్ బోర్డు ఖాయం: గోరంట్ల

**కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అన్న గోరంట్ల**

**గత ప్రభుత్వంలో సజ్జల ఒక రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించారని విమర్శలు**

**11 మంది ఎమ్మెల్యేలున్న పార్టీకి ప్రతిపక్ష హెూదా అడగడం విడ్డూరమని వ్యాఖ్యలు**

**జగన్‌కు ధైర్యం ఉంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సవాల్**




కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, త్వరలోనే వైసీపీ 'టు-లెట్' బోర్డు పెట్టడం ఖాయమని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. వైసీపీ నేత సజ్జల రామకృషా?రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' పథకాలతో దూసుకెళుతోందని బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఎన్నికల హామీలలో ఇప్పటికే 70 శాతానికి పైగా నెరవేర్చామని చెప్పారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలోని రైతులు, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందని ధీమా వ్యక్తం చేశారు. ఇకపై తప్పుడు ఆరోపణలు, గ్లోబెల్స్ ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, వాటిని కఠినంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష హెూదా ఇస్తేనే జగన్ అసెంబ్లీకి వస్తారని సజ్జల రామకృషా?రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. కేవలం 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న పార్టీకి రాజ్యాంగ నియమాలకు విరుద్ధంగా ప్రతిపక్ష హెూదా ఎలా కట్టబెడతారని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో సజ్జల ఒక రాజ్యాంగేతర శక్తిగా మారి ప్రభుత్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించారని గోరంట్ల తీవ్ర ఆరోపణలు చేశారు. కనీసం కార్పొరేటర్‌గా కూడా గెలవని సజ్జల, ఏ హెూదాలో మాట్లాడుతున్నారని నిలదీశారు. తన కుమారుడితో కలిసి 'సైకో ఫ్యాక్టరీ' నడుపుతూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేశారని, మద్యం, ఇసుక, మైనింగ్ మాఫియాలలో ఆయన పాత్రపై త్వరలోనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు వైఎస్ జగన్‌కు ధైర్యం లేదని, అందుకే అసెంబ్లీకి రావడం లేదని గోరంట్ల విమర్శించారు. "మీకు దమ్ముంటే అసెంబ్లీకి రండి, ప్రజా సమస్యలపై చర్చిద్దాం. మీకు ఎన్ని గంటలైనా మైక్ ఇస్తాం" అని సవాల్ విసిరారు. బయట సాక్షి మీడియాలో ప్రచారం చేయడం కాదని, ప్రజావేదిక అయిన అసెంబ్లీలో మాట్లాడాలని హితవు పలికారు.

# వినతుల స్వీకరణతో సరిపెట్టకండి

బొడ్డవరలో రెండు రోజుల కిందట నిర్వహించిన గ్రామసభ కేవలం వినతుల స్వీకరణ సభగా కాకుండా సమస్యల పరిష్కార సభగా మార్చాలని జిందాల్ నిర్వాసితులు కోరారు. గురువారం తమ 73వ రోజు నిరసనలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ పాల్గొని, మాట్లాడారు. ఈ గ్రామసభలో మెజార్టీ రైతులు తమ భూములు ఇప్పించాలని కోరుతున్నారని రైతుల భూములు వారికే ఇప్పించాలనీ కోరారు. ఒక తరం నాశనంచేసిన జిందాల్‌కు శతకోటి దండాలు అంటూ నమస్కారాలుచేశారు.

**ఢిల్లీ నుంచి వచ్చిన నోటీసుల ఫలితమే..** బొడ్డవర గ్రామంలో రెండు రోజుల కిందట నిర్వహించిన గ్రామసభ తామ పోరాట ఫలితమే అని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కొద్దిరోజుల కిందట ఢిల్లీ వెళ్లి జాతీయ హ్యూమన్ రైట్స్, ఎస్సీ, ఎస్టీ కమిషన్, వినియోగదారుల ఫోరం చైర్మన్‌ల ను కలిసి ఇక్కడ జరుగుతున్న పరిణామాలు వివరిం చామన్నారు. అక్కడ ఆదేశాలతో గ్రామసభ నిర్వహించినట్టు భావిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా స్పందించిన అధికారులకు ధన్యవాదాలని అన్నారు.



# లెక్చరర్‌గా కాదు.. ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని చెప్పా



భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష?న్ జీవితం అందరికి ఆదర్శప్రాయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతి రోజు తాను ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటానన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవంలో ఆయన పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. టీచర్లను జీవితంలో ఎప్పుడూ మరచిపోలేమన్నారు. తాను కూడా టీచర్ కావాల్సిందన్నారు. లెక్చరర్‌గా చేరాలని యూనివర్సిటీ వీసీ తనను కోరారని తెలిపారు. లెక్చరర్‌గా కాదు ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ఆయనకు తెలిపానని చెప్పారు. హైదరాబాద్‌ను నెంబర్‌వన్‌గా చేసేందుకు తాను ఎంతో కష్టపడ్డానని పేర్కొన్నారు. ప్రపంచంలో తెలుగు వారు నెంబర్ వన్‌గా ఉండాలన్నదే తన కోరిక అని తెలిపారు. ఐఐటీ కోచింగ్ విషయంలో చుక్కా రామయ్య కచ్చితంగా ఉండేవారన్నారు. సీఎం సిఫార్సు చేసినా సీటు ఇవ్వబోనని ఆయన నిక్కచ్చిగా చెప్పేవారని ఈ సందఠరేగా ఆయన గుర్తు చేసుకున్నారు. అందుకే చుక్కా రామయ్య అంటే తనకు ఎంతో గౌరవం పెరిగిందని చెప్పారు. 10 వేలమంది దరఖాస్తు చేస్తే 100 మందికే ఐఐటీ శిక్షణ ఇచ్చేవారని.. అలా వందకు వంద మందినీ ఐఐటీకి ఆయన పంపేవారంటూ చుక్కా రామయ్యలోని విశిష్ట లక్షణాలను ఈ సందఠరేగా సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు. ఇక రాష్ట్ర విభజన కంటే కూడా గత పాలకుల వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎక్కువ నష్టం కలిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో కేంద్రం మార్పులు తెచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్ అవుతుందని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలోనే ఏపీ నెంబర్‌వన్‌గా మారాలనేదే తన లక్ష్యమన్నారు. రానున్న 22 ఏళ్ల పాటు మనమంతా దృష్టి పెడితే ఇది సాధ్యమే అవుతుందని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు.

# మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయండి కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్

జిల్లాలోని వివిధ సంక్షేమ వసతి గృహాలకు ఈ నెలాఖరు నాటికి మరుగుదొడ్ల సదుపాయం కల్పించాల ని కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదేశించారు. గురువా రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సంబంధిత అధికా రులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈసందఠరేగా ఆయన మాట్లాడుతూ స్వఛ్భారత్ మిషన్ ద్వారా సంక్షేమ వసతి గృహాలకు మరుగుదొడ్ల సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 15 సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలకు మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉందన్నారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా 39 వసతి గృహాలకు మరుగుదొడ్ల నిర్మాణా న్ని వెంటనే ప్రారంభించాలని చెప్పారు. గిరిజన సంక్షే మ శాఖ పరిధిలో ఉన్న 149 హాస్టళ్లలో ఎన్ని చోట్ల మరుగుదొడ్ల అవసరం ఉన్నాయో గుర్తించేందుకు సర్వే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత, సోషల్ వెలేఠే డీడీ అన్నపూర?, బీసీ సంక్షేమ అధికారి జ్యోతిశ్రీ, గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**భూగర్భ జలాల పెంపుపై దృష్టి** రాష్ట్రమంతటా భూగఠేజలాలు పెంపొందించే దిశగా సీఎం కృషి చేస్తున్నారని.. అందుకు అనుగుణం గా కలెక్టర్లు దృష్టి సారించాలని సీఎస్ విజయానంద్ ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కానఠరేన్స్ నిర్వహించారు. ఈ సందఠరేగా వివిధ అంశాలపై ఆయన మాట్లాడా రు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షించా రు. జిల్లాలోని 215 గ్రామాల్లో చెరువులు, కల్వర్టుల మరమ్మతులకు త్వరితగతిన ప్రణాళిక తయారు చేయా లన్నారు. వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలని డ్వామా పీడీ, నీటి పారుదల అధికారులను ఆదేశించా రు. జిల్లాలో రోజుకు 100 చెరువుల నిర్దేశించుకొని పను లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో తగినంత యూరి యా నిల్వలు ఉన్నాయని సీఎస్‌కు వివరించారు. ఈ సమావేశంలో జేసీ సేతు మాధవన్, సీపీవో బాలాజీ తదితరులు పాల్గొన్నారు.




# నియామక పత్రాలను స్వీకరించేందుకుహైదరాబాద్ కు తరలిన జిపిఓలు.



**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 5 ( పల్లె వెలుగు )** ములుగు జిల్లాకు సంబంధించి గ్రామ పంచాయతీ పాలన అధికారులు( జిపిఓలు) నియామక పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకునేందుకు శుక్రవారం హైదరాబాద్ కు తరలి వెళ్లారు. హైదరాబాద్ లో నియామక పత్రాలను స్వీకరించేందుకు ములుగు కలెక్టరేట్ కార్యాల యం నుండి జిపిఓల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులో జిల్లాకు సంబంధించిన 50 మంది జిపిఓ లు హైదరాబాద్ కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, కలెక్టరేట్ కార్యాలయ పర్యవేక్షకులు శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.




# భావితరాల నిర్మాతలు ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 05 ( పల్లె వెలుగు** క్రీస్తు శేషులు, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష?న్ జయంతి సందఠరేగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని ములుగు జిల్లా కలెక్టరేట్ కానఠరేన్స్ హాల్‌లో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ సిద్ధార్థరెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి రేగ కళ్యాణి మరియు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంపత్ రావు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావితరాల నిర్మాతలు. వారి చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు, సమాజ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. మంచి సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలి అని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతమైన ములుగు జిల్లాలో అధిక సంఖ్యలో గిరిజన విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ సేవలందిస్తున్న ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయము. విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలి అని అన్నారు. అనంతరం ములుగు జిల్లాలో 33 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని అతిథుల చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శిఈ. సూర్యనారాయణ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, గుళ్లపెల్లి సాంబయ్య, మండల విద్యాధికారులు, అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మరియుజిల్లాఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శోభాయమానం వినాయక నిమజ్జనం.





## శ్రీ లక్ష్మీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు.

**కేసముద్రం, సెప్టెంబర్ 05 పల్లె వెలుగు** కల్వల గ్రామంలోని శ్రీ లక్ష్మీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శుక్రవారం వినాయక నిమజ్జనం సందరరేగా నవరాత్రులు పూజలందుకున్న లడ్డు, ఆపిల్ తదితర వస్తువుల వేలం నిర్వహించిన అనంతరం వినాయకుడి శోభాయాత్రను ఆటపాటలు, కోలాటాలతో ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సంవత్సరం నవరాత్రులు పూజలు అందుకున్న వినాయక లడ్డూను తమకు ఎలాంటి విఘ్నాలు కలవకుండా గణేశుడి ఆశీస్సులు ఉండాలని కాంక్షిస్తూ సింగంశెట్టి మాధవి-ఏకాంతం దంపతులు రూ.21,116 లకు కైవసం చేసుకున్నారు. రెండవ లడ్డును సింగారపు రాజమ్మ - వెంకన్న దంపతులు రూ.7,116, మూడవ లడ్డును గొడుగు రవళి-ఉమేష్ దంపతులు రూ.4,116 లకు కైవసం చేసుకున్నారు. నవరాత్రి గణేశుడి వద్ద పూజలందుకున్న కలశాన్ని మడత అమృతమ్మ-యాదగిరి, మిగతా వస్తువులను చిరగాని మంజుల-సాయిలు, నలమాస శిరీష - యాదగిరి, సంఘ లలిత - రవి, బానోత్ వెంకన్న, నర్ర స్వరూప - లింగమూర్తి, సపావత్ వీరన్నలు కైవసం చేసుకున్నారు. వినాయకుడి శోభాయాత్ర ఆసాంతం కనులవిందుగా కొనసాగింది.





# సూర్య ఘర్‌కు మాస్క్ మస్కా

**మాస్క్‌ల కంపెనీకి 8 వేల కోట్ల ప్రాజెక్టుముఠా కట్టిన ఉన్నతస్థాయి అధికారులు, ఎమ్మెల్యే**

**అస్మదీయ కంపెనీకి ఇన్‌స్టలేషన్ సర్వీస్ బాధ్యతలు**

**టెండర్లు లేవు, ఎంపిక పద్ధతులూ తెలియవు**

**నెడ్‌క్యాప్ ఎండీ నిర?యం.. మెప్మా ఎండీకి లేఖ**

**సహకరించాలంటూ జిల్లా స్థాయి సిబ్బందికి హుకుం**

**ప్రభుత్వ వాహనంలో 'ప్రైవేటు' ప్రతినిధి టూర్లు**

**సహకారం కోసం ఎమ్మెల్యేలతో సమావేశాలు**

**సూర్యుడినీ వదల్లేదు**

అత్యాశ నిండిన అక్రమార్కులు 'ముఠా' కట్టారు! ఏకంగా 8 వేల కోట్ల ప్రాజెక్టుపై కన్నేశారు. అమరావతిలో కీలకస్థానంలో ఉన్న అధికారి, నెడ్‌క్యాపలోని మరో ముఖ్య అధికారి కలిసి భారీ దోపిడీకి తెరలేపారు. మాస్కులు తయారు చేసుకునే ఓ కంపెనీని తెరమీదకు తీసుకొచ్చి... దానికి సోలార్ ప్యానల్ ప్రాజెక్టుపై ప్రచారం, ఇన్‌స్టలేషన్ బాధ్యతలు అప్పగించారు. ఆ కంపెనీతో కలిసి పనిచేయాలంటూ... నెడ్‌క్యాప్, మెప్మా సిబ్బందిని పరుగులు పెట్టిస్తున్నారు. ఆ ప్రైవేటు కంపెనీ ప్రతినిధికి ఓ ప్రభుత్వ వాహనం ఇచ్చి జిల్లాలకు పంపిస్తున్నారు. అంతటితో ఆగకుండా... 'కంపెనీ మనోళ్లదే. సహకరించండి' అంటూ అధికారపార్టీ ఎమ్మెల్యేలకు ఫోన్‌లూ వెళ్తున్నాయి. కేంద్రం అత్యంత ప్రతిషా'త్మకంగా అమలు చేస్తున్న 'పీఎం-సూర్యఘర్' ప్రాజెక్టులో జరుగుతున్న తంతు ఇది!

**అసలేమిటీ పథకం...** ఇంటి పైకప్పు మీద సోలార్ ప్యానెళు బిగించుకుని... 1 కే డబ్ల్యూ నుంచి 3 కేడబ్ల్యూ వరకు విద్యుత్ ఉత్పత్తి చేసేలా రూపొందించిన పథకమే... 'పీఎం సూర్యఘర్'! 2026-27 నాటికి దేశవ్యాప్తంగా కనీసం కోటి ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్‌లు బిగించాలన్నది కేంద్రం లక్ష్యం. ఏపీలో ఒక్కో నియోజకవర్గంలో సగటున 10వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి... మొత్తంగా 17.5 లక్షల ఇళ్లపైన సోలార్ ప్యానెళ్లు బిగించేలా ప్రణాళిక రూపొందించారు. ఇందులో ఒక్కో యూనిట్ ధర (3కేడబ్ల్యూ పవర్) కనీసం 2 లక్షల రూపాయలు! ఇందులో ప్రభుత్వం గరిష‘ంగా 78వేల రూపాయల సబ్సిడీ ఇస్తుంది. రాష్ట్రస్థాయిలో ఈ ప్రాజెక్టును డిస్కమ్‌లు అమలు చేస్తున్నాయి. ఏపీలో ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.8వేల కోట్లపైనే. ఈ ప్రాజెక్టులో సోలార్ ప్యానల్స్ ఎంపిక, ఇన్‌స్టలేషన్, ఇతర కీలక పనులు చేయడానికి ఏజెన్సీలను టెండర్ల ద్వారా ఎంపిక చేస్తారు. ఈ ప్రాజెక్టు గురించి గ్రామీణ, పట్టణ ప్రజలకు అవగాహన కల్పించడానికి, ప్రాజెక్టులో భాగస్వాములయ్యేందుకు ముందుకొచ్చేవారికి శిక్షణ ఇవ్వడానికి కూడా కేంద్ర నిధులు ఇస్తోంది. ప్రచారం, అవగాహన కల్పించే కంపెనీలను కూడా వాటి అర్హత, అనుభవం, నేపథ్యం ఆధారంగా ఎంపిక చేయాలి. ఈ మేరకు కేంద్రం పక్కా నియమ నిబంధనలు రూపొందించింది.

**గోల్‌మాల్ జరిగిందిలా...** ఓ ముఖ్య అధికారి, నెడ్‌క్యాపలోని మరో కీలక అధికారి కలిసి 'సూర్యఘర్'పై కన్నేశారు. ప్రాజెక్టుపై అవగాహన, ప్రచారం, ఇన్‌స్టలేషన్ సర్వీసులు వంటి కీలక అంశాలు తమ కనుసన్నల్లో జరిగేలా ప్లాన్‌వేశారు. తొలుత ప్రచారం, అవగాహన కల్పించే పేరిట ప్రాజెక్టులోకి ప్రవేశించినా... తర్వాత సోలార్ రూఫ్‌టాప్‌ల ఇన్‌స్టలేషన్, ఇతర కీలక విభాగాలు కూడా తమ నియంత్రణ లోనే ఉండాలన్నది వారి మాస్టర్‌ప్లాన్. దీనికి ప్రకాశం జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యేను జతగా కలుపుకొన్నారు. ఆయనకు అత్యంత సన్నిహితుడికి చెందిన కంపెనీని సోలార్ ప్రాజెక్టులోకి తీసుకొచ్చారు. ఈమేరకు నెడ్‌క్యాప్ ఎండీతో ఓ ఉత్తర్వు ఇప్పించారు. నిజానికి పీఎం-సూర్యఘర్ ప్రాజెక్టుపై స్వయం సహాయక సంఘాలు ప్రచారం చేస్తున్నాయి. ఈ ప్రాజెక్టులో లబ్ధిదారులుగా చేరాలని ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నాయి. అయితే... ఓ కంపెనీ పేరు సూచిస్తూ దానికి సహకరించేలా ఉత్తర్వులు ఇవ్వాలని ఏపీ నూతన, పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ (ఎన్‌ఆర్‌ఈడీసీఏపీ) వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్‌బాబు గత 28న మెప్మా మిషన్ డైరెక్టర్‌కు లేఖ రాశారు. "పీఎం-సూర్యఘర్ ప్రాజెక్టు అవగాహన, ఇన్‌స్టలేషన్ సర్వీసెస్ కార్యక్రమాల్లో పాల్గొంటామని ఆ కంపెనీ మాకు ప్రతిపాదన ఇచ్చింది. కాబట్టి, స్వయం సహాయక సంఘాలు అవసరం ఉన్న చోట వారి చర్యలకు సహకరించగలరు" అని ఆ లేఖలో పేర్కొన్నారు. నెడ్‌క్యాప్ ఎండీ రాసిన లేఖపై మెప్మా మిషన్ డైరెక్టర్ తేజభరత్ వెంటనే స్పందించారు. పీఎం సూర్యఘర్ అమలులో భాగంగా నెడ్‌క్యాప్ ఎండీ ఇచ్చిన లేఖను కోట్ చేస్తూ, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లాల ప్రాజెక్టు డైరెక్టర్లకు ఆగస్టు 30న లేఖరాశారు. అయితే, దీని వెనుక ఒక కీలక అధికారి పాత్ర ఉన్నట్లు తెలిసింది. ఈ మొత్తం వ్యవహారంలో ఆయనే కర్త, కర్మ, క్రియగా ఉన్నారు. కంపెనీని తెరపైకి తేవడం, నెడ్‌క్యాపతో ఆ కంపెనీకి వర్క్ ఇప్పించడం, తర్వాత ఎమ్మెల్యేల వద్దకు కంపెనీ ప్రతినిధి వెళ్లి బేరాలు.. ఇదంతా ఆ అధికారి వ్యూహంలో భాగమేనని తెలిసింది.

**ఇదేనా విధానం?** 'పీఎం-సూర్యఘర్'ను కేంద్రం ప్రతిషా'త్మకంగా తీసుకుంది. రాష్ట్రంలో స్వయంగా ముఖ్యమంత్రి దీని అమలును పర్యవేక్షిస్తున్నారు. ఇంతటి కీలకమైన ప్రాజెక్టులో ఎవరిని పడితే వారిని ప్రచారకర్తలుగా, ఇన్‌స్టలేషన్ సర్వీసు ప్రొవైడర్‌లుగా ఎంపిక చేస్తారా? ఏజెన్సీల ఎంపికకు ఎలాంటి నిబంధనలు, విధానాలు లేవా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నెడ్‌క్యాప్ ఎండీ మెప్మాకు రాసిన లేఖలోని అంశాలు విస్తుగొలుపుతున్నాయి. ప్రచారం, ఇన్‌స్టలేషన్ సర్వీసు చేస్తానని ఒక కంపెనీ ముందుకు రాగానే... 'ఓకే' చెప్పేశారట! ఆ కంపెనీని ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారు? ఏ టెండర్ ద్వారా ఎంపిక చేశారు? విధి విధానాలేమిటి? ఇవేవీ ఆ లేఖలో లేవు. ఆ కంపెనీకి ఉన్న అర్హతలు, ప్రమాణాలు ఏమిటో చూడరా? ఎవరు దరఖాస్తు చేసుకున్నా పని అప్పగిస్తారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**మాస్కుల కంపెనీకి సోలార్ పనులా?** నెడ్‌క్యాప్ సిఫారసు చేసిన కంపెనీ విజయవాడ కేంద్రంగానే ఏర్పాటైంది. ఆ కంపెనీ మాస్కులు తయారు చేస్తుంది. ఇంకా ఫెయిర్స్, షోలు నిర్వహిస్తుంది. బల్క్ రిటైల్ లాటరీ టికెట్ల విక్రయం, క్యాసినో, బెట్టింగ్ వంటి వ్యవహారాల్లో వేలుపెట్టినట్లు కంపెనీ ప్రొఫైల్‌ను చూస్తే స్పష్టమవుతోంది. ఈ కంపెనీకి సోలార్ విద్యుత్ ఉత్పత్తి రంగంలో కనీస అనుభవం లేదు. ఉత్పత్తి, అమ్మకాలతో పరిచయం లేదు. ఎలాంటి అనుభవం లేని ఈ కంపెనీ... సోలార్ పవర్ గురించి ప్రజలకు, ప్రత్యేకించి స్వయం సహాయక సంఘాలకు ఎలాంటి అవగాహన కల్పించగలదు? ప్రజల్లో ఎలాంటి చైతన్యం తీసుకురాగలదు?.

**నిలదీసిన ఎమ్మెల్యే...** ఇటీవల మెప్మాకే చెందిన ఓ ప్రభుత్వ వాహనంలో ఆ ప్రైవేటు కంపెనీ ప్రతినిధి అనంతపురానికి వెళ్లారు. జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యేతో మెప్మా అధికారులు మీటింగ్ ఏర్పాటు చేశారు. నియోజకవర్గ పరిధిలో 10వేల రూఫ్‌టాప్ సోలార్ కనెక్షన్‌ల ఇన్‌స్టలేషన్‌కు సహకరించాలని ఆ కంపెనీ ప్రతినిధి కోరినట్లు తెలిసింది. "మీరు ఎవరు? ఈ కాంట్రాక్టు ఎవరిచ్చారు? ఈ వర్క్ మీకే ఇచ్చినట్లుగా ప్రభుత్వం లిఖిత పూర్వకంగా ఆదేశాలు ఇచ్చిందా?" అని ఆ ఎమ్మెల్యే ప్రశ్నించారు. దీంతో ఆ ప్రతినిధి నేరుగా మెప్మాలోని ఓ ఉన్నతాధికారికి ఫోన్ కలిపి... ఎమ్మెల్యేతో మాట్లాడించారు. "కీలక అధికారి, ఓ కీలక మంత్రి, మరి కొందరు ప్రభుత్వ పెద్దలు ఆయనతో ఉన్నారు. ఆయనకు సహకరించండి. మీ పనికూడా అవుతుంది" అని మెప్మా ఉన్నతాధికారి ఏదో భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో ఆ ఎమ్మెల్యేకు చిర్రెత్తుకొచ్చింది. కంపెనీ ప్రతినిధిని వెనక్కి పంపించేసి... ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ విషయం రచ్చకెక్కడంతో... కంపెనీ ప్రతినిధి వచ్చిన వాహనంపై ఉన్న 'ప్రభుత్వ వాహనం' స్టిక్కర్‌పై తెల్లటి టేప్ అతికించేశారు.



## సగర సంఘం వినతిపత్రం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హామీ



**మౌలాలి,పల్లె వెలుగు సెప్టెంబర్ 5 :** మల్కాజ్గిరి నియోజకవర్గం మౌలాలి 138వ డివిజన్ శ్రామికనగర్‌లోని సగర (ఉప్పర) సంఘం కమిటీ సభ్యులు, బంధుమిత్రులు కలిసి శుక్రవారం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి మైనంపల్లి హనుమంతరావు దూలపల్లి నివాసాన్ని సందర్శించారు. ఈ సందరరేగా సంఘం తరఫున కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.20 లక్షల నిధులు ప్రభుత్వం నుండి కేటాయించవలసిందిగా వినతి పత్రం సమర్పించారు. మైనంపల్లి హనుమంతరావు సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని, "నా తరఫున పూర్తి సహకారం అందిస్తాను" అని హామీ ఇచ్చారు. గతంలో బీసీ బందు పథకం కింద సగర కులస్తుల 13 మందికి రూ.13 లక్షలు మంజూరయ్యేలా చేసినట్లు గుర్తుచేస్తూ, అదనంగా సంఘ కార్యాలయంలో తన సొంత ఖర్చుతో రూ.2 లక్షలు వెచ్చించి బోరు వేయించిన విషయం ఈ సందరరేగా ప్రస్తావనకు వచ్చింది. ఈ కార్యక్రమంలో సగర సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి ఆంజనేయులు సగర, ప్రధాన కార్యదర్శి క్యాసాన్ని వెంకటస్వామి సగర, కోశాధికారి మోడల శ్రీనివాసగర, కృష? సగరతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, భరత్‌నగర్ వెలౌరే అసోసియేషన్ నాయకుడు మంద భాస్కర్, సీనియర్ రిపోర్టర్ వెంకటేష్, సాయి చందు, సాయిలు సగర, బుద్ధుడు సగర, లక్ష్మీనారాయణ సగర, వెంకటేష్ సగర, శేఖర్ సగర, గోవర్ధన్ సగర, నరసింహ సగర, నారాయణ సగర, వేముల శ్రీనివాసగర, టైల్స్ వెంకటేష్ నగర తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణ కమిటీ ఎన్నిక.



**కేసముద్రం, సెప్టెంబర్ 05 పల్లె వెలుగు :** కేసముద్రం మండల కేంద్రంలోని లక్ష్మీ సాయి గార్డెన్స్ లో శుక్రవారం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ సేవా సమితి సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ మందిరం, ఫంక్షన్ హాల్ నిర్మాణం చేయుటకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షుడిగా గుగులోత్ దస్రు నాయక్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ వెంకన్న, ఉపాధ్యక్షులుగా ధరావత్ బాలు నాయక్, గుగులోత్ వీరు నాయక్, వాంకుడోత్ రవి నాయక్, గుగులోత్ హుస్సేన్ నాయక్, జాటోత్ రాము నాయక్ తదితరులు ఎన్నికయ్యారు.

## చిన్న ప్రాజెక్టు..పెద్ద ఆనందం



ఇది చెన్నరాయుడుతిప్ప (చంద్రాయణతిప్ప) బ్యాలెన్సింగ్ రిజర్వాయర్! నిల్వ సామర్థ్యం రీత్యా చూస్తే... చాలా చిన్నది. కర్నూలు జిల్లా గూడూరు మండలం బూడిదపాడు గ్రామం దగ్గర ఉంటుంది. 1994లో కోట్ల విజయభాస్కరెడ్డి హయాంలో దీనిని నిర్మించారు. దీని కింద 101.34 ఎకరాల ఆయకట్టు ఉంది. 31ఏళ్లలో రెండు, మూడుసార్లు మాత్రమే దీనిని నింపారు. గత పాతికేళ్లుగా ఒక్క చుక్కనీరు కూడా ఈ ప్రాజెక్టుకు చేరలేదు. ఈ ఏడాది మంచి వర్షాలు కురవడం, తుంగభద్ర జలాశయానికి సామర్థ్యానికి మించి వరద చేరడంతో ఎల్లెల్సీ కాలువ ద్వారా చెన్నరాయుడుతిప్పను జలాలతో నింపారు. మళ్లీ ఇన్నేళ్లకు జలకళ చూస్తూ రైతులు మురిసిపోతున్నారు. దీనివల్ల భూగర్భ జలాలూ పెరుగుతాయని, హంద్రీనీవా ప్రాజెక్టు కర్నూలు సర్కిల్-1 ఎస్‌ఈ పాండురంగయ్య తెలిపారు.

## సవాళ్లతో కూడుకున్న న్యాయవాద వృత్తి

న్యాయవాద వృత్తి అత్యంత సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం (8, 9, 10, 11, 12వ బ్యాచ్‌లు) సంయుక్త స్నాతకోత్సవాన్ని శుక్రవారం విశాఖపట్నంలోని ఓ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ సూర్యకాంత్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు నిజాయితీ, స్వీయ అవగాహన కలిగి, మార్పును స్వీకరించేందుకు నిరంతరం సిద్ధంగా ఉండాలని సూచించారు. యువ న్యాయవాదులు సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు ప్రయత్నించాలని కోరారు. అధిక సంఖ్యలో మహిళలు న్యాయవాద పట్టాలు తీసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. విశిష్ట అతిథి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జేకే మహేశ్వరి మాట్లాడుతూ న్యాయవాద వృత్తి కేవలం ఒక వృత్తి మాత్రమే కాదని, సమాజాన్ని మార్చగల శక్తి అని పేర్కొన్నారు. మాజీ చాన్సలర్‌గా వర్సిటీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందరరేగా ఆయన గుర్తుచేసుకున్నారు. మరో అతిథి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస.నరసింహ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువ న్యాయవాదులు భాగస్వాములు కావాలని వ్యక్తిత్వం, నైతికతతో కూడిన జీవితాన్ని నిర్మించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, వర్సిటీ చాన్సలర్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ సదస్సుకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశరావు, పలువురు సీనియర్ న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**'బంగారు' తల్లి రష్మి!** జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో భాగంగా ఆయా బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులకు పట్టాలను అందించడంతో పాటు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 154 మందికి బంగారు పతకాలు ప్రదానం చేశారు. గోల్డ్ మెడల్ సాధించిన వారిలో కోల్‌కతాకు చెందిన విభిన్న ప్రతిభావంతురాలు రష్మి మరువాడ ఉన్నారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ బ్రెయిలీ లిపి ద్వారా ప్రతిష్ఠాత్మక వర్సిటీలో బీఏ ఎల్‌ఎల్‌బీ పూర్తిచేసినందుకు ఆనందంగా ఉందన్నారు. టాటా ఇన్‌స్టిట్యూట్‌లో ఎల్‌ఎల్‌ఎం కూడా పూర్తయిందని, ప్రస్తుతం అక్కడే ఎంఎస్‌డబ్ల్యూ చేస్తున్నానని చెప్పారు. క్రిమినాలజీ అండ్ డ్రగ్ కంట్రోల్ లా సబ్జెక్ట్‌లో టాపర్‌గా నిలిచినందుకు బంగారు పతకం వచ్చిందన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com